## సూర్యప్రభపై.. అనంత తేజోమూర్తిగా విహారం



7


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | సంపుటి: 10 | సంచిక: 258 | పేజీలు: 8+4 | వెల రూ.5


GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


## రథోత్సవాన్ని తిలకించి పరవశించిన భక్తులు

కాణిపాకం పురవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు

లక్ష మందికి పైగా రథోత్సవం తిలకించిన భక్తులు

రథోత్సవాన్ని పూజతో ప్రారంభించిన ఎమ్మెల్యే ఆలయ ఈవో చైర్మన్



7



2

## సేవా సంకల్ప మహా అభియాన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**

**మార్కాపురం,సెప్టెంబర్ 21,(మనం న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ మహా అభియాన్'లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు.. దేశసేవ కోసం ప్రధాని నరేంద్ర మోడీ తన జీవితాన్ని త్యాగం చేశారని.. ఈరోజు వికసిత భారత్ గా దేశం పయనిస్తుంది అంటే దానికి కారణం మోదీయేనని అన్నారు..

...మిగతా 2లో



2

## శాప్ కార్యాలయం వద్ద జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

**రాజకీయ వివాదాల్లోకి ఉద్యోగులను లాగొద్దు**

**ఉపాధ్యాయులపై దాడులకు యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఎపి సెక్రటేరియేట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రామకృష్ణ**

**అమరావతి, సెప్టెంబర్,21,(మనం ప్రతినిధి):** సోమవారం శాప్ కార్యాలయం వద్ద జరిగిన ఘటనను ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియేట్ అసోసియేషన్

...మిగతా 2లో



2

## గురువుల కష్టార్జితంపై 'ఫేక్' ముద్ర వేయడం సరికాదు

**మెగా డీఎస్సీ నియామకాలపై ప్రతి ఆరోపణకూ ఆధారాలతో సమాధానం ఇస్తాం: మంత్రి వాసంశెట్టి సుభాష్**

**అమరావతి, సెప్టెంబర్ 21,(మనం ప్రత్యేక ప్రతినిధి):** కష్టపడి చదివి, క్రీడల్లో ప్రతిభ చాటి, నిబంధనల ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారిని 'ఫేక్' అంటూ అవమానించడం సరికాదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వేలాది మంది ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం

...మిగతా 2లో



# కుప్పం నాకు రాజకీయ జన్మనిచ్చింది

## చంద్రబాబు స్వర్ణ కుప్పం విజన్ ఆవిష్కరణ

## రూ. 328 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

> 'నారావారిపల్లె నాకు జన్మనిస్తే.. కుప్పం నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చింది. ఏ మంచి పని చేయాలన్నా నేను కుప్పం నుంచే నాంది పలుకుతాను' అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావోద్వేగ ప్రకటన చేశారు. చంద్రబాబు తన పబ్లిక్ మీటింగ్స్ శైలిని పూర్తిగా మార్చారు. నేరుగా ప్రజల్లోకి వెళ్తూ, పసుపు కండువా ఊపుతూ, మాస్ అప్పీల్తో కేడర్లో సరికొత్త జోష్ నింపారు.

**కుప్పం, మనం ప్రత్యేక ప్రతినిధి:** సీఎం చంద్రబాబు సోమవారం నుంచి తన సొంత నియోజకవర్గంలో పర్యటన ప్రారంభించారు. రెండు రోజుల సుడిగాలి పర్యటనలో భాగంగా ఆయన కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గాన్ని వరల్ క్లాస్ సిటీగా మార్చే 'స్వర్ణ కుప్పం' విజన్ను ఆవిష్కరిస్తూ.. దాదాపు రూ. 328 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి నియోజకవర్గంలో పండగ వాతావరణాన్ని నింపారు. గత ప్రభుత్వ హయాంలో కుప్పం వెనుకబడిపోయిందని, ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో సమగ్ర అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు.

**స్వర్ణ కుప్పం-హైవేలు, ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ**

బెంగళూరు, చెన్నై, కేజీఎఫ్, కృష్ణగిరి ప్రాంతాలను అనుసంధానించేలా జాతీయ రహదారులు వస్తున్నాయని, బెంగళూరుకు ప్రత్యామ్నాయ రహదారి పనులు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే కుప్పంలో త్వరలోనే ఎయిర్పోర్టును కూడా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.రైల్వే స్టాపింగ్ ,కృష్ణపట్నం పోర్టు లింక్: దాదర్-పుదుచ్చేరి ఎక్స్ప్రెస్ రైలుకు కుప్పం రైల్వే స్టేషనులో స్టాపింగ్ ఇచ్చినట్లు ప్రకటించి, చిత్తూరు నుంచి కుప్పానికి బ్రాడ్ గేజ్ లైన్ ద్వారా ఇక్కడి వస్తువులను కృష్ణపట్నం పోర్టుకు చేర్చేలా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు వెల్లడించారు.లక్షలాది

...మిగతా 2లో

## ఉపాధ్యాయులపై దాడి దుర్మార్గం

**డీఎస్సీపై తప్పుడు ప్రచారాలు చేసేందుకు వైసీపీ ప్రయత్నం**

**దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు**

**హోం మంత్రి అనిత**



**అమరావతి, సెప్టెంబర్ 21,(మనం ప్రత్యేక ప్రతినిధి):** ఉపాధ్యాయులపై వైసీపీ నాయకులు దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైసీపీకి రౌడీయిజం, దౌర్జన్యం చేయడానికే రాజకీయ పార్టీ పట్టిందా అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత జగన్కు చదువు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం లేదని ఆమె విమర్శించారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారని అనిత ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం డీఎస్సీపై చేశామని,

...మిగతా 2లో

## గురువుల కష్టార్జితంపై ఫేక్ ముద్ర వేస్తారా?

**ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా?**

**విజయవాడ ఘటనపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం**

**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి, సెప్టెంబర్ 21,(మనం ప్రత్యేక ప్రతినిధి):** కష్టపడి చదివి, క్రీడల్లో ప్రతిభ చాటి, నిబంధనల ప్రకారం మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయడం సరికాదని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి

...మిగతా 2లో

## 1.12 కోట్ల మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు

**సెప్టెంబరు 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం**

**ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అమరావతి, సెప్టెంబర్, 21 (మనం ప్రతినిధి):** సెప్టెంబరు 25న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 1.12 కోట్ల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ రూపొందించిన ప్రచార గోడపత్రికను అధికారులతో కలిసి సోమవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ వైద్య, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఏడాదికి రెండుసార్లు నిర్వహించే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 2026 సెప్టెంబరు మలి విడతను ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒకటి నుంచి ఐదేళ్ల వయసున్న పిల్లలతో పాటు 6 నుంచి 19 ఏళ్ల బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తారు. అంగన్వాడీ

...మిగతా 2లో

## సాహిత్య దిగ్గజం గురుజాడ అప్పారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి కర్తవ్యం

- **మంత్రి కందుల దుర్గేష్**




**అమరావతి, సెప్టెంబర్21(మనం ప్రత్యేక ప్రతినిధి):** తెలుగు సాహిత్య దిగ్గజం, అభ్యుదయవాది, సంఘ సంస్కర్త మహాకవి గురుజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం మహాకవి గురుజాడ జయంతి సందర్భంగా ఆయన ఘనంగా నివాళులు అర్పిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అంటూ తెలుగు జాతికి అభ్యుదయ భావాలను, విశాల దృక్పథాన్ని అందించిన మహనీయుడు గురుజాడ అని కొనియాడారు. 'కన్యాశుల్కం' వంటి నాటకం ద్వారా ఆనాడు సాంఘిక దురాచారాలపై ధైర్యంగా గళం విప్పి, సంఘ సంస్కరణకు బాటలు వేసిన ఆయన ఆశయాలు నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. మహాకవి

...మిగతా 2లో

## విజయవాడలో 51వ సబ్‌జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్

- **27 నుంచి అక్టోబర్ 4 వరకు జాతీయ స్థాయి పోటీలు**
- **పోటీల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి**
- **క్రీడాకారులకు మెరుగైన వసతులు, వైద్య-భద్రతా సదుపాయాలు కల్పించాలి**
- **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి**



**విజయవాడ, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** విజయవాడ నగరంలో 51వ సబ్‌జూనియర్ జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 4, 2026 వరకు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్ మేనేజింగ్

...మిగతా 5లో

## దళితుల దేవాలయ ప్రవేశానికి వందేండ్లు

**అక్టోబర్ 11 నుంచి తిరుపతిలో శతాబ్ది ఉత్సవాలు**

**నాటి ఘటన గురించి వెల్లడించిన కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 21:** దళితులు హిందూ దేవాలయంలోకి ప్రవేశించి కర్పూర హారతి ఇచ్చిన చారిత్రక ఘటనకు వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అక్టోబర్ 11, 12, 13 తేదీల్లో తిరుపతిలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ

...మిగతా 2లో

## పోలీస్ ఉద్యోగాల కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**ఈ నెలాఖరు 30వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు కు గడువు**

**సిఈడిఎం ద్వారా ఉచిత శిక్షణకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**అమరావతి, సెప్టెంబరు 21, (మనం ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ ల నియామకాల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం) ద్వారా ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానంలో పోటీ పరీక్షలకు హాజరయ్యే అర్హత కలిగిన వారికి శిక్షణ

...మిగతా 2లో



## వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు

**యథేచ్ఛగా దాడులు చేసిన వెన్నుపోటు పార్టీ కార్యకర్తలు**

**మరోవైపు పోలీసుల లాఠీఛార్జ్. పలువురికి గాయాలు**

**ఎక్కడా టీడీపీ గుండాలను నియంత్రించని పోలీసులు**

**శాంతియుత నిరసన కార్యక్రమంపై దాడిని ఖండిస్తున్నాం: వైయస్సార్సీపీ నేతలు, నాయకుల స్పష్టీకరణ**

**విజయవాడ,సెప్టెంబర్,21,(మనం న్యూస్):** డీఎస్సీ- 2025 నియామకాల్లో అక్రమాలపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్సీపీ చేపట్టిన పోరుబాటను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసు ఆంక్షలను ప్రయోగించింది. మరోవైపు శాప్ కార్యాలయం

...మిగతా 2లో

## విచారణకు..భయమెందుకు?

**డీఎస్సీలో రోజుకో కొత్త ఆధారం బయటపడుతున్నాయి**

**అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారు | వాటికి లోకేశ్, బాబు సమాధానం చెప్పాలి | సీబీఐతో విచారణ జరపాల్సిందే**

**వైసీపీ రాష్ట్ర అధికారప్రతినిధి ఆరె శ్యామలరెడ్డి**





**విజయవాడ, మనంప్రత్యేక ప్రతినిధి:** ఏపీ డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి అక్రమాలు జరగకపోతే సీబీఐ విచారణకు భయమెందుకు? అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆరె శ్యామలారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పోలీసులు అడ్డంకులు సృష్టించడంతో ఎమ్మెల్సీలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె

...మిగతా 2లో

## డీఎస్సీ స్కాం సీబీఐ విచారణకు చంద్రబాబు, లోకేష్ సిద్ధమా?

**తప్పు చేయకపోతే పారదర్శక దర్యాప్తునకు ఎందుకు భయం?**

**సూటిగా ప్రశ్నించిన సజ్జల రామకృష్ణారెడ్డి**



5

# రాజకీయ జన్మనిచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

మందికి లబ్ధి: కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి, ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయ భవనాలకు, ఘన వ్యర్థాల ప్లాంట్, సోలార్ ప్రాజెక్టుల వంటి వసతులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 5కొత్తపేట బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తుండగా, సమీపంలోని మసీదు నుంచి అజా ప్రార్థన వినిపించింది. దీంతో సర్వమత సామరస్యాన్ని చాటుతూ ఆయన తన ప్రసంగాన్ని కొద్దిసేపు నిలిపివేశారు. ప్రార్థన ముగిసిన అనంతరం తిరిగి మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంది. చంద్రబాబు తన పబ్లిక్ మీటింగ్స్ శైలిని పూర్తిగా మార్చారు. నేరుగా ప్రజల్లోకి వెళ్తూ, పసుపు కండువా ఊపుతూ మాస్ అప్పీల్తో కేడర్లో సరికొత్త జోష్ నింపారు. స్థానిక లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు.

# పోలీస్ ఉద్యోగాల కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులకు ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. తుది గడువు ఈ నెలాఖరు 30వ తేదీ లోపు ఆన్ లైన్ ద్వారా సిఈడిఎం వెబ్ సైట్ లో దరఖాస్తులు పంపాలని కోరారు. ఆఫ్ లైన్ ఉచిత శిక్షణకు తప్పనిసరి అర్హతగా బిపిఎల్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు.దరఖాస్తు సమయంలోనే సంబంధిత బిపిఎల్ కార్డు ( తెల్ల రేషన్ కార్డు / ధృవీకరణపత్రం )సమర్పించాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో చేరాలని ఆకాంక్షించే, పట్టుదల కలిగిన మైనారిటీ అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ తో పాటు విద్యాపరమైన మద్దతును అందించడమే సిఈడిఎం ఉచిత శిక్షణ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. పోలీసు ఉద్యోగాలకు పోటీపడే మైనారిటీ అభ్యర్థులకు రాత పరీక్ష సన్నద్ధత, జనరల్ స్టడీస్, రీజనింగ్, కరెంట్ అఫైర్స్, నియామక పరీక్షకు నిర్దేశించిన, సంబంధిత అన్ని అంశాలపై దృష్టి సారించి తర్ఫీదును పూర్తిస్థాయిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు, నిర్దేశించిన అర్హతా షరతులకు లోబడి దరఖాస్తు చేసుకోవచ్చునని మంత్రి సూచించారు.అర్హత,ఆసక్తిగల రాష్ట్రవ్యాప్త మైనారిటీ అభ్యర్థులందరూ తమ వివరాలను 'సిఈడిఎం-ఏపీ' అధికారిక వెబ్ సైట్ ద్వారా తమకు సంబంధించిన అన్ని పూర్తిగా వివరాలతో వెబ్ సైట్: రీరీరీ.ఛ్ఇఛ్ఛీఝఝఝరీఛీ.ొటజ లో నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు: 08645-297535, 7386789966 లకు సంప్రదించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగానే కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా విడుదల చేస్తున్న జాబ్ నోటిఫికేషన్ల లో మైనారిటీ నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణను ఏర్పాటు చేసిందన్నారు. పోలీస్ శాఖలో నియామకాల కోసం నిర్వహిస్తున్న పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్న దృష్ట్యా మైనారిటీ నిరుద్యోగ యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకొని విజయం సాధించాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# విచారణకు..భయమెందుకు?

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నాను అడ్డుకోవడం సరికాదన్నారు. డీఎస్సీ నియామకాల్లో అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని, అభ్యర్థుల కులాలు, మతాలను కూడా మార్చేశారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ స్కాంపై నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం వైపు తప్పు లేకపోతే, ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ తో నిష్పాక్షిక విచారణ జరిపించడానికి ఎందుకు వెనకాడుతున్నారని శ్యామలారెడ్డి నిలదీశారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో రోజుకో కొత్త ఆధారం వెలుగులోకి వస్తున్నా ప్రభుత్వం మాత్రం అంతా సక్రమంగానే జరిగిందంటూ బుకాయిస్తోందని మండిపడ్డారు. ఇది వైయస్ఆర్సీపీకి సంబంధించిన సమస్య కాదని, డీఎస్సీ రాసిన మూడున్నర లక్షల మంది ఉద్యోగార్థుల సమస్య అన్నారు. ఒక అర్హుడికి రావాల్సిన ఉద్యోగాన్ని అనర్హుడికి ఇస్తే ఆ అర్హుడి భవిష్యత్తును ఎవరు తిరిగి ఇస్తారు? సబ్జెక్టుకు సంబంధం లేని అర్హతలు, టెట్ అర్హత లేకపోయినా అవకాశాలు, రిజర్వేషన్ నిబంధనలకు భిన్నంగా ఎంపికలు, స్పోర్ట్స్ సర్టిఫికెట్లపై అనుమానాలు.. ఇలా ఒక్కొక్క అంశం బయటకు వస్తోందన్నారు. ఏడు దశల వెరిఫికేషన్ చేశామని ప్రభుత్వం చెబుతోందని అలాంటప్పుడు ప్రతి అభ్యర్థి అర్హత, సర్టిఫికెట్, ఎంపికకు సంబంధించిన పూర్తి రికార్డులను ప్రజల ముందుంచాలన్నారు. నిజమైన మెరిట్ ఉన్న ప్రతి అభ్యర్థికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయులపై దాడి దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

16 వేల మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ తప్పుడు ప్రచారం చేసేందుకు వైసీపీ అన్ని విధాలా ప్రయత్నిస్తోందని విమర్శించారు.

**ఉపాధ్యాయుల కష్టాన్ని అవమానించొద్దు**

సాక్షి ఛానల్ ప్రతినిధులు ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి వారిని బెదిరిస్తున్నారని హోం మంత్రి ఆరోపించారు. దీంతో బాధపడిన ఉపాధ్యాయులు ఈరోజు రోడ్లపైకి వచ్చారని తెలిపారు. తాను కూడా ఉపాధ్యాయురాలిగా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చానని, ఒక ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ప్రతి నిరుద్యోగి కల అని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను అవమానపరిచేలా మాట్లాడటం సరికాదని అనిత అన్నారు. డీఎస్సీపై జగన్ చేసిన ఆరోపణలకు అధికారులు ఇప్పటికే అంశాల వారీగా వివరణ ఇచ్చారని తెలిపారు.

**ఉపాధ్యాయులపై దాడిని సహించం**

అల్లరి సృష్టించాలనే ఉద్దేశంతోనే వైసీపీ వాళ్ళు శాప్ కార్యాలయానికి వచ్చారని హోం మంత్రి ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు భావితరాలకు మార్గదర్శకులని అన్నారు.టీచర్ల తలలు పగిలేలా కొడతారా? టీచర్లను నోటికొచ్చినట్లు తిడతారా? అని అనిత ప్రశ్నించారు. విద్య, ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉన్నవారు ఈ విధంగా వ్యవహరించరని అన్నారు. ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు తమ వద్ద ఉన్నాయని, వాటి ఆధారంగా దాడులకు పాల్పడిన వారిని గుర్తించి అందరిపైనా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**విద్యారంగంలో మార్పులు**

వైసీపీ హయాంలో జరిగిన ప్రతి దందా బయటకు వస్తుందని అనిత అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని హోం మంత్రి అనిత అన్నారు.

# గురువుల కష్టార్జితంపై ఫేక్ ముద్ర వేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలను ఖండించిన ఆయన, విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద సోమవారం చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే నిరసన తెలియజేయవచ్చు. ఆధారాలుంటే సంబంధిత సంస్థల ముందు ఉంచవచ్చు. అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. కానీ కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను 'ఫేక్' అంటూ అవమానించడం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సమంజసం కాదు. విజయవాడలో ఉపాధ్యాయులపై దాడి జరిగిందన్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. ఘటనలో ఎవరు చట్టాన్ని అతిక్రమించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**విజయవాడ ఘటన బాధాకరం**

శాప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఘటనలు తీవ్ర ఆవేదన కలిగించాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మమ్మల్ని ఎందుకు ఫేక్ అంటున్నారని ఉపాధ్యాయులు వైసీపీ నేతలను ప్రశ్నిస్తే వారికి సమాధానం చెప్పాలి. రాజకీయంగా విభేదించవచ్చు, వాదించవచ్చు. కానీ అది భౌతిక ఘర్షణలకు దారితీయకూడదు. ముఖ్యంగా సమాజానికి విద్యాబుద్ధులు నేర్పే గురువులు రాజకీయ ఘర్షణల్లో బాధితులుగా మారే పరిస్థితి రావడం బాధాకరం. మాజీ సైనికుడిగా దేశానికి సేవ చేసి, అనంతరం ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన వ్యక్తి కూడా ఈ వివాదంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న విషయం మరింత ఆవేదన కలిగిస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. మేము చదువుకున్నాం, కష్టపడ్డాం, మా ఉద్యోగం మా కష్టార్జితం అని వారు చెబుతున్నప్పుడు వారి వాదనను కూడా వినాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు.

# 1.12 కోట్ల మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు బడికి వెళ్లని పిల్లలకూ మాత్రలు అందేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ కోసం 1.24 కోట్ల ఆల్బెండజోల్ మాత్రలను సిద్ధం చేశారు. వీటిలో 1.12 కోట్ల మంది పిల్లలకు మాత్రలు అందించనున్నారు. రాష్ట్రంలో నేల ద్వారా వ్యాపించే నులిపురుగుల వ్యాప్తి ప్రస్తుతం 34 శాతానికి తగ్గింది. 2019లో ఎన్సీడీసీ గణాంకాల ప్రకారం ఇది 36 శాతంగా ఉంది. నులిపురుగుల నివారణకు 400 మి.గ్రా. ఆల్బెండజోల్ మాత్రలను వినియోగిస్తున్నారు. సెప్టెంబరు 25న మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు మరో అవకాశం కల్పించేందుకు అక్టోబరు 5న మాప్-అప్ డే నిర్వహించనున్నారు.

**నులిపురుగుల వల్ల పిల్లల ఆరోగ్యంపై ప్రభావం**

నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాలు శరీరంలోకి సరిగా చేరకపోవడం, రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు చదువుపైనా ప్రభావం పడుతుంది. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం, జీవన నాణ్యత మెరుగుపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరగడానికి దోహదపడుతుంది.

400 మి.గ్రా. ఆల్బెండజోల్ సురక్షితమైన, సమర్థవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన ఔషధమని అధికారులు తెలిపారు. పిల్లల వయసుకు అనుగుణంగా సరైన మోతాదులో శిక్షణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయుల ద్వారా మాత్రలు అందిస్తారు.

ఒకటి నుంచి ఐదేళ్ల వయసున్న నమోదు కాని పిల్లలు, 6 నుంచి 19 ఏళ్ల వయసున్న బడికి వెళ్లని బాలబాలికలకు మాత్రలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆశా కార్యకర్తలు ఇలాంటి పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాలకు తీసుకువచ్చి మాత్రలు అందేలా చర్యలు తీసుకుంటారు.

**సెప్టెంబరు 23 నాటికి మాత్రల పంపిణీ పూర్తి**

సిద్ధం చేసిన 1.24 కోట్ల ఆల్బెండజోల్ మాత్రలను సెప్టెంబరు 23 నాటికి సంబంధిత సంస్థలకు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రస్థాయి నుంచి జిల్లాలు, మండలాల వరకు వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబరు 25న మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు అక్టోబరు 5న నిర్వహించే మాప్-అప్ డేలో మాత్రలు అందేలా చర్యలు చేపడుతున్నారు.

**56 మంది అధికారులతో పర్యవేక్షణ**

కార్యక్రమం అమలును పర్యవేక్షించేందుకు సెప్టెంబరు 24, 25 తేదీల్లో ఆరోగ్యశాఖకు చెందిన 56 మంది అధికారులు, సలహాదారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపడతారు. జిల్లా స్థాయిలో ఆరోగ్యం, విద్య, ఐసీడీఎస్, ఇతర సంబంధిత శాఖల అధికారులు కూడా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు.

**డిజిటల్ విధానంలో నివేదికలు**

కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు వివరాల నమోదును పటిష్ఠం చేసేందుకు డిజిటల్ ఐఈసీ సామగ్రి, ఆన్లైన్ నివేదికలు, ఎన్డీడీ యాప్, ఏఎన్ఎం/ఎంఎల్హెచ్పీ యాప్లో ఎన్డీడీ విభాగం, గూగుల్ ఆధారిత కవరేజ్ నివేదికలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

# సేవా సంకల్ప మహా అభియాన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు 'సేవా సంకల్ప అభియాన్' నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజాసేవ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.. సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా సమాజంలోని పేదలు, నిరుపేదలు, వృద్ధులు, మహిళలు, యువత, గిరిజనులు తదితర వర్గాలకు అండగా నిలిచి సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కోరారు.. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవాభావం మరింత బలపడుతుందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా ప్రజాసేవకు అంకితం చేయడం ఒక్క బీజేపీకే సాధ్యం అని డాక్టర్ ఏలూరి అన్నారు.



# శాప్ కార్యాలయం వద్ద జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా ఖండిస్తోంది. ఓ బాధ్యత కలిగిన ఉద్యోగ సంఘంగా జరుగుతున్న పరిణామాలను చూస్తూ మౌనంగా ఉండలేకపోతున్నాం. ఇన్నాళ్లూ జరిగిన ఘటనలను రాజకీయ అంశాలుగానే భావించి మేము జోక్యం చేసుకోలేదు. కానీ తమపై బురద జల్లొద్దని, తమ గౌరవానికి భంగం కలిగించవద్దంటూ ఉపాధ్యాయులే సమావేశాలు, నిరసనలు చేపట్టాల్సిన పరిస్థితి రావడం బాధాకరమైతే... ఇవాళ శాప్ కార్యాలయం వద్ద జరిగిన ఘటన మరింత అవేదన కలిగిస్తోంది. ఉపాధ్యాయులను, ఉద్యోగులను రాజకీయాల్లోకి లాగడం, వాస్తవాలు నిర్ధారించకుండానే వారిపై ముద్ర వేయడం సరికాదని భావిస్తున్నాం. ఉద్యోగులు, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, రాజకీయ పార్టీల మీద ఉంటుంది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకూడదు. ఉపాధ్యాయులపై దాడులకు ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఏపి సెక్రటేరియేట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రామకృష్ణ అన్నారు.

# గురువుల కష్టార్జితంపై 'ఫేక్' ముద్ర వేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

తగదని పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద సోమవారం చోటుచేసుకున్న పరిణామాలపై మంత్రి స్పందిస్తూ.. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రభుత్వ నిర్ణయాలపై అభ్యంతరాలుంటే చట్టబద్ధ మార్గాల్లో నిరసన తెలియజేయవచ్చని అన్నారు. అయితే నిరసనలు భౌతిక ఘర్షణలకు దారితీయకూడదని స్పష్టం చేశారు. ఘటనలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మెగా డీఎస్సీ.. పారదర్శక నియామక ప్రక్రియ

మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో నోటిఫికేషన్ నుంచి పరీక్షలు, ఆన్సర్ కీలు, మెరిట్ జాబితాలు, అభ్యంతరాల స్వీకరణ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, తుది ఎంపిక వరకు నిర్దేశిత విధానాలను అనుసరించినట్లు మంత్రి తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఉపాధ్యాయ నియామకాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని, మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను 148 రోజుల్లో పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు, ఆర్థిక భరోసాను కల్పించాయని అన్నారు.

నియామక ప్రక్రియపై ఎవరికైనా నిర్దిష్ట అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఆధారాలను అధికారుల ముందుంచాలని సూచించారు. ప్రతి అభ్యర్థి అర్హతను నిబంధనలు, అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించే వ్యవస్థ ఉందని, తప్పు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల గౌరవాన్ని దెబ్బతీయొద్దు

స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ.. నిర్దిష్ట ధ్రువపత్రాలపై అనుమానాలుంటే వాటిని అధికారికంగా పరిశీలించవచ్చని మంత్రి అన్నారు. అయితే ఆధారాలు లేకుండా మొత్తం స్పోర్ట్స్ కోటా ద్వారా ఎంపికైన అభ్యర్థులందరినీ 'ఫేక్'గా చిత్రీకరించడం సమంజసం కాదని స్పష్టం చేశారు.

సంబంధిత అధికారులు కూడా స్పోర్ట్స్ సర్టిఫికెట్లు, టెట్ అర్హత, ఇతర ధ్రువపత్రాలను అధికారిక రికార్డుల ఆధారంగా వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారని తెలిపారు.

క్రీడల్లో ప్రతిభ కనబరిచి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఒక నిర్దిష్ట అంశంపై అనుమానం ఉంటే దానిని పరిశీలించాలి కానీ, దాని ఆధారంగా మొత్తం నియామక ప్రక్రియను అనుమానాస్పదంగా చిత్రీకరించడం సరికాదని అన్నారు.

విజయవాడ ఘటనపై చట్టప్రకారం చర్యలు

శాప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా విభేదాలు, వాదోపవాదాలు సహజమే అయినా అవి శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని అన్నారు.

మేము చదువుకున్నాం.. కష్టపడ్డాం.. నిబంధనల ప్రకారం ఉద్యోగాలు సాధించాం.. మా ఉద్యోగం మా కష్టార్జితం అని ఉపాధ్యాయులు చెబుతున్నప్పుడు వారి వాదనను కూడా వినాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

ఉపాధ్యాయులు సమాజానికి విద్యాబుద్ధులు నేర్పే వారని, వారే రాజకీయ ఘర్షణల్లో బాధితులుగా మారే పరిస్థితి రావడం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఘటనకు సంబంధించి వాస్తవాలను పరిశీలించి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

గ్రూప్-1 వ్యవహారంపై వాస్తవాలు వెలుగులోకి రావాలి

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకన ప్రక్రియపై సిట్ సమర్పించిన నివేదికలో పలు విధానపరమైన లోపాలు, దిద్దుబాట్లు, సంతకాలలో వ్యత్యాసాలు వంటి అంశాలు నమోదైనట్లు మంత్రి పేర్కొన్నారు.

సిట్ పరిశీలించిన 736 రికార్డుల్లో 718 రికార్డుల్లో మార్పులు లేదా ఓవర్రైటింగ్ ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. అదే సమయంలో, ఎంపికైన అభ్యర్థుల అసలు జవాబు పత్రాలు మార్చబడినట్లు లేదా తారుమారు చేసినట్లు సిట్ నిర్ధారించలేదని తాజా కోర్టు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అందువల్ల ఈ అంశంపై వాస్తవాలను కోర్టు పరిధిలోనే తేల్చాల్సి ఉందని మంత్రి అన్నారు.



నియామక పరీక్షల విషయంలో పారదర్శకత అత్యంత కీలకమని, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రతి నియామక ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందేనని వాసంశెట్టి సుభాష్ అన్నారు.

ఉపాధ్యాయుల కష్టాన్ని రాజకీయ వివాదంగా మార్చొద్దు. ఆరోపణలు ఉంటే ఆధారాలు చూపాలి.. విచారణ కోరాలి.. చట్టబద్ధమైన మార్గాల్లో ముందుకు వెళ్లాలి. కానీ కష్టపడి ఉద్యోగం సాధించిన వారి గౌరవాన్ని దెబ్బతీయడం మాత్రం సమర్థనీయం కాదు అని మంత్రి స్పష్టం చేశారు.



# సాహిత్య దిగ్గజం గురుజాడ అప్పారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి కర్తవ్యం

(మొదటి పేజీ తరువాయి)

గురుజాడ వారసులకు గతంలో నిలిచిపోయిన గౌరవ వేతనాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించిందని, ఆ మహోన్నత మూర్తిని ప్రభుత్వం సగౌరవంగా స్మరించుకుంటోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఇది కూటమి ప్రభుత్వానికి సాహిత్య, సాంస్కృతిక రంగాల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిలువెత్తు తార్కాణమని తెలిపారు. అటువంటి మహాకవి ఆశయాలను, ఆయన చూపిన మార్గాన్ని ముందుకు తీసుకెళ్లడమే మనందరి కర్తవ్యమని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

# వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు

(మొదటి పేజీ తరువాయి)

వద్ద వైయస్ఆర్సీపీ శ్రేణులపై టీడీపీ వర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడ్డాయి. విజయవాడ శాప్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా చేసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకోవడం, హౌస్ అరెస్టులు, అరెస్టులకు పాల్పడటంతో పాటు భారీగా పోలీసులను మోహరించారు. అయినా ఆంక్షలను లెక్కచేయకుండా వైయస్ఆర్సీపీ శ్రేణులు శాప్ కార్యాలయం వద్దకు చేరుకుని డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై సీబీఐ విచారణ జరిపించాలని నినదించారు.

శాప్ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

ఈ క్రమంలో పలువురు గాయపడగా గౌతంరెడ్డి సొమ్మసిల్లి కిందపడిపోయారని పార్టీ నేతలు పేర్కొన్నారు. మరోవైపు టీడీపీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడులకు దిగినా పోలీసులు అడ్డుకోలేదని ఆరోపించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై సీబీఐ విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని వైయస్ఆర్సీపీ నేతలు డిమాండ్ చేశారు.

**ఎక్కడికక్కడ నేతల అడ్డగింతలు, అరెస్టులు:**

విజయవాడకు వస్తున్న వైయస్ఆర్సీపీ నేతలను జిల్లాల సరిహద్దుల్లోనే పోలీసులు అడ్డుకున్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా తదితరులను కాజా టోల్ప్లాజా వద్ద అడ్డుకున్నారు.

అక్కడే బైఠాయించిన అంబటి రాంబాబును పోలీసులు అరెస్టు చేసి పెదకాకాని పోలీస్ స్టేషన్కు తరలించారు. విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో పాటు పలువురు నేతలను అరెస్టు చేయగా.. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ని కిట్టు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ తదితరులను కృష్ణలంక పోలీస్ స్టేషన్కు తరలించారు.

**డీఎస్సీపై సీబీఐ విచారణకు సిద్ధమా?**

అంబటి రాంబాబు, మాజీ మంత్రి-డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి తప్పు జరగకపోతే సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగినట్లు చెబుతున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి. సీబీఐ విచారణకు ఆదేశిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.. ఎవరు తప్పు చేశారో తెలుస్తుంది. వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి విసిరిన సవాల్ను స్వీకరించి ప్రభుత్వం సీబీఐ విచారణకు సిద్ధం కావాలి. మా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ నియామకాలపైనా విచారణ జరిపించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుత డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు, అభ్యర్థులు ప్రశ్నిస్తున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? డీఎస్సీపై సమాధానం చెప్పకుండా సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. డబ్బు కోసం లోకేష్ ఏ పనికైనా సిద్ధంగా ఉన్నాడు.

# దళితుల దేవాలయ ప్రవేశానికి వందేండ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**మురుగన్‌ను తిరుపతి జైల్లో బంధించారు..**

1925 అక్టోబర్ 13న దేశంలోనే తొలిసారిగా దాసరి మురుగన్ అనే దళితుడు హిందూ దేవాలయంలోకి ప్రవేశించి కర్పూర హారతి ఇచ్చారని చింతామోహన్ తెలిపారు. ఈ ఘటనపై అప్పట్లో సెక్షన్ 295 కింద కేసు నమోదు చేసి మురుగన్ను తిరుపతి జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాజగోపాలాచారి తిరుపతికి వచ్చి కోర్టులో మురుగన్ తరఫున వాదనలు వినిపించారని చెప్పారు. దీంతో మురుగన్కు శిక్ష పడకుండా చూశారని, అలాగే సెక్షన్ 295ను రద్దు చేయాలని న్యాయమూర్తిని కోరినట్లు తెలిపారు.

దళితుల ఆలయ ప్రవేశానికి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తిరుపతిలో



నిర్వహించనున్న శతాబ్ది ఉత్సవాలకు దేశంలోని పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని చింతామోహన్ వెల్లడించారు. ఈ చారిత్రక ఘటనను గుర్తుచేసుకుంటూ మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ఆర్టికల్ 46 అమలు చేయాలి**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ఎస్సీ, ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని చింతామోహన్ అన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా అర్హులకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్లు పేరుకే ఉన్నాయని, కార్యాలయాలకు తాళాలు వేసి ఉన్నాయని ఆరోపించారు. జగన్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని చింతామోహన్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

**మీడియా స్వేచ్ఛపై వ్యాఖ్యలు..**

దేశంలో మీడియా స్వేచ్ఛ తగ్గిపోయిందని చింతామోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మీడియా సంస్థలు కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లడంతో జర్నలిస్టులు వాస్తవాలను నిర్భయంగా, స్వేచ్ఛగా రాయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో మీడియాకు పూర్తి స్వేచ్ఛ ఉండేదని ఆయన పేర్కొన్నారు. బీజేపీ పాలనలో గత 12 ఏళ్లుగా జర్నలిస్టులకు స్వేచ్ఛ కరువైందని చింతామోహన్ ఆరోపించారు.

# ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులకు ఆదేశాలు



**తిరుపతి, సెప్టెంబర్ 21 మనం న్యూస్:** ఖరీఫ్ 2026-27 సీజన్లో రైతుల నుంచి ధాన్యం సేకరణను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, రవాణా తదితర శాఖల అధికారులు, ధాన్యం సేకరణ కేంద్రాల (ప్పిఇట) నిర్వాహకులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో సేకరించేలా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్పిఇల వద్ద అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.సేకరణకు సంబంధించి జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ముఖ్య ఆదేశాలు:

రైతుల ఛ-ఇటౌఇ బుకింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ధాన్యం సేకరణకు అర్హులైన రైతుల వివరాలనుసిద్ధంగా ఉంచాలి.

ప్రతి ప్పిఇ వద్ద అవసరమైన గన్నీ బ్యాగులను ముందుగానే సమకూర్చి అందుబాటులో ఉంచాలి.

సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలి.ధాన్యం సేకరణకు అవసరమైన హమాలీలు, కూలీలను ముందుగానే సమీకరించాలి.

ప్రతి ప్పిఇ వద్ద తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, సిబ్బంది, ఇతర అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచాలి.పిపిసిల వారీగా ధాన్యం సేకరణ లక్ష్యాలను నిర్దేశించి, లక్ష్య సాధనపై రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలి.రైస్ మిల్లుల వారీగా సియంఆర్ లక్ష్యాలను నిర్దేశించి, నిర్దేశిత గడువులో సిఎంఆర్ డెలివరీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.

రైస్ మిల్లర్ల నుంచి అవసరమైన సేకరించాలి.

పిపిసిలు, రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న సిబ్బంది, పరికరాలు, నిల్వ సామర్థ్యం తదితర వివరాలతో సెల్ఫ్ డిక్లరేషన్ సమర్పించాలి.ధాన్యం సేకరణ, రవాణా,సిఎంఆర్ ప్రక్రియలో సంబంధిత శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలి.ధాన్యం సేకరణలో ఎటువంటి జాప్యం, అవాంతరాలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ దేవుళ్ళు నాయక్ (డిసిఎస్ఎం), జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఎస్ రాజు (డిఎస్ఒ), జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి కే. మురళీమోహన్, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు,పిపిసి ల నిర్వాహకులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై దాడులు వైసీపీ అరాచకానికి పరాకాష్ట

- డీఎస్సీపై ఆరోపణలు తప్ప ఆధారాలు చూపలేకపోతున్నారు
- డీఎస్సీ గురించి మాట్లాడే కనీస అర్హత వైసీపీకి లేదు నరసింహ యాదవ్



**తిరుపతి సెప్టెంబరు21 మనం న్యూస్:** విజయవాడలో శ్యాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైసిపి గుండాలు దాడి చేయడం హేయమైన చర్య. వైసిపి అరాచక పాలనకు నిదర్శనం: ఓడిపోయినా ఆ పార్టీ నేతల అహంభావం, అరాచక పోకడలు మారలేదనడానికి ఇదే నిదర్శనం.

ఉపాధ్యాయులకు అండగా టీడీపీ: భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే గురువులపై దాడి అంటే సమాజంపై దాడితో సమానం; తెలుగుదేశం పార్టీ బాధితులకు పూర్తి అండగా ఉంటుంది. ప్రభుత్వ హెచ్చరిక / పోలీసు చర్య: చట్టాన్ని చేతిలోకి తీసుకునే ఎవరినైనా ఉపేక్షించేది లేదు, కఠిన చర్యలు ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయి

అధికారంలో ఉన్న ఐదేళ్లు మెగా డీఎస్సీ పేరుతో యువతను దగా చేసిన జగన్ రెడ్డి.. ఇప్పుడు ఉపాధ్యాయులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా పూర్తి చేసింది. అలాంటి డీఎస్సీపై వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలుచేస్తూ, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ దాడులకు తెగబడుతున్నారు. శాప్ కార్యాలయం ముట్టడి పేరుతో ఉపాధ్యాయులపై రాళ్లు, రాడ్లు, వాటర్ బాటిల్లతో దాడికి తెగబడ్డారు. శాప్ కార్యాలయంపై మూకుమ్మడి దాడికి తెగబడి వైసీపీ నాయకుల పైశాచికత్వాన్ని చాటుకున్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తూ.. వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహిస్తుంటే.. జగన్ రెడ్డి మాత్రం క్రీడాకారుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా డీఎస్సీపై అభాండాలు, ఆరోపణలు చేయడం మానుకోవాలి. అలా కాకుండా.. ఉపాధ్యాయుల ఆత్మగౌరవంతో ఆడుకుంటాం, దాడులు చేస్తామంటే తగిన చర్యలు తప్పవని గొల్ల నరసింహ యాదవ్ హెచ్చరించారు.భావిభారత పౌరులను తీర్చిదిద్దే గురువులకే ఈ రాష్ట్రంలో రక్షణ లేకపోతే ఎలా? ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా, వైసిపి నాయకుల తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. నిన్నటి వరకు అధికారంలో ఉండి చేసిన అరాచకాలు చాలవన్నట్లు, ఇప్పుడు రోడ్లెక్కి ఉపాధ్యాయులపై భౌతిక దాడికి దిగడం వారి రాక్షస మనస్తత్వానికి అద్దం పడుతోంది.



# సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామి దివ్య వైభవం

- గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుమాడ వీధులు

**తిరుమల, సెప్టెంబర్ 21 మనంన్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్యదర్శనం అనుగ్రహించారు.

సూర్యకాంతుల మధ్య స్వామివారు సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తుండగా, భక్తులు భక్తిపారవశ్యంతో గోవిందా.. గోవిందా అంటూ నామస్మరణ చేశారు. వాహనం ముందు భక్తబృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.

సూర్యుడు సకల జీవులకు ఆరోగ్యాన్ని, చైతన్యాన్ని ప్రసాదించే దివ్యశక్తికి ప్రతీక. ప్రకృతికి చైతన్యప్రదాతగా, సకల రోగ నివారకుడిగా సూర్యుడిని సూర్యనారాయణుడిగా భక్తులు ఆరాధిస్తారు. సూర్యమండల మధ్యవర్తిగా శ్రీమన్నారాయణుడు కొలువై ఉన్నారనే ఆధ్యాత్మిక విశ్వాసానికి సూర్యప్రభ వాహనసేవ ప్రతీకగా నిలుస్తుంది.

సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామివారిని దర్శించుకోవడం ద్వారా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, భోగభాగ్యాలు, సత్సంతాన సంపద కలుగుతాయని భక్తుల విశ్వాసం.

వాహనసేవలో పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# మోహన్ బాబు యూనివర్సిటీతో ఫిజిక్స్ వాలా చారిత్రాత్మక ఒప్పందం

- దక్షిణ భారతదేశంలో విద్యా విప్లవం సృష్టిస్తాం: అలఖ్ పాండే

**చంద్రగిరి సెప్టెంబర్ 21 మనం న్యూస్:** మండలంలోని రంగంపేట సమీపంలో సాయినాథ్ నగర్ లో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీ ప్రాంగణం సోమవారం ఒక చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచింది. దేశంలోనే ప్రముఖ ఎడ్యుకేషన్ ప్లాట్ఫామ్ 'ఫిజిక్స్ వాలా' , మోహన్ బాబు యూనివర్సిటీల మధ్య ఒక కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రో చాన్సలర్ మంచు విష్ణు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్, పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు, ఫిజిక్స్ వాలా వ్యవస్థాపకుడు అలఖ్ పాండే, డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సలర్ పి.వి. రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు పోటీ పరీక్షలకు మెరుగైన శిక్షణను అందించడమే లక్ష్యంగా ఇరు సంస్థలు హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి.ఈ సందర్భంగా.విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మోహన్ బాబు మాట్లాడుతూ, నేటి తరం విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందనే విషయాన్ని గుర్తుచేశారు. ఒక సాధారణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్గా ప్రారంభమైన తన జీవిత ప్రయాణం విలన్, కమెడియన్, హీరోగా సాగి, నిర్మాతగా, రాజ్యసభ సభ్యుడిగా, చివరికి ఒక విశ్వవిద్యాలయ స్థాపకుడిగా రూపాంతరం చెందడం వెనుక నిరంతర శ్రమ, అపారమైన క్రమశిక్షణ ఉన్నాయని తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, సోషల్ మీడియా వంటి అనవసర విషయాలపై సమయం వృధా చేయకుండా, చదువుపై పూర్తి దృష్టి సారించి తల్లిదండ్రుల త్యాగాలను సార్థకం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# వేదమంత్ర ఘోషల నడుమ రంగనాయకుల మండపంలో ఆధ్యాత్మిక శోభ

**తిరుమల, సెప్టెంబర్ 21 మనం న్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి సోమవారం స్నపన తిరుమంజనం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరు, డ్రై ఫ్రూట్స్, గాజులు, వక్క ఆకులు తదితరాలతో రూపొందించిన విశేష మాలల మధ్య స్వామి, అమ్మవార్లు దివ్య అలంకారంలో భక్తులను అనుగ్రహి ంచారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు అర్చకస్వాములు వేదమంత్రోచ్ఛారణల నడుమ వైఖానస ఆగమోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి రంగురంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, తేనె, పసుపు, గంధంతో విశేష అభిషేకం చేశారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో శాస్త్రోక్తంగా స్నపనం నిర్వహించారు.

స్నపన తిరుమంజనం సందర్భంగా టీటీడీ వేద పారాయణదారులు ఉపనిషత్ మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర పంచసూక్తాలను భక్తిభావంతో పారాయణం చేశారు.

అభిషేకానంతరం తిరుమల పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్లు వివిధ దివ్య పాశురాలను పఠించారు.

ఈ వేడుకలో భాగంగా తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరు, డ్రై ఫ్రూట్స్, గాజులు, వక్క ఆకులు, పసుపు రేకులు, రోజాలు, బటన్ చామంతి మాలలతో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు.

సుగంధ పరిమళాలు, పుష్పాల సౌరభం, వేదఘోషలు, భక్తిభావంతో రంగనాయకుల మండపం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసోత్సవాలు

- అంగన్వాడీ కేంద్రాలపై వస్తున్న వార్తా కథనాల నేపథ్యంలో కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి సి హెచ్ లక్ష్మి

**ఏలేశ్వరం, సెప్టెంబర్,21:-(మనం న్యూస్) :** ఏలేశ్వరం పట్టణంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.కాకినాడ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలపై వస్తున్న వార్తా కథనాల నేపథ్యంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి సి హెచ్ లక్ష్మి ఏలేశ్వరంలోని 8, 14వ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం 9వ వార్డు నెయ్యిలపేట రామాలయంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమానికి సి హెచ్ లక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని వివరించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీడీపీఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సూర్యకుమారి, పట్టణ వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎస్ ప్రవల్లిక, ఎ సాయి తులసి, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, యమున, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, శాంతి, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# శ్రీ కావేలమ్మకు ప్రత్యేక పూజలు

## భక్తిశ్రద్ధలతో ఉరుములతో నృత్యం చేసిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మడకశిర,సెప్టెంబర్ 21,మనం న్యూస్:** మడకశిర మండలం, గోవిందాపురం పంచాయతీ గొల్లహట్టి సమీపంలోని కొండపై ఉన్న శ్రీ కావేలమ్మకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొండపై వెలసిన శ్రీ కావేలమ్మకు పూజలో భాగంగా



సన్నిదానంలో సాంప్రదాయ బద్దంగా నిర్వహించే కంబళిపై బురుగులు,బెల్లం,కొబ్బరి కాయలతో ప్రసాదం పెట్టి ఉరుములతో కూడిన నృత్యా చేస్తూ మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు,నీలకంఠా పురం దేవస్థానములు కమిటి చైర్మన్ డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి భక్తులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ కావేలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.

భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో గోవిందాపురం,చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# అమెరికా నౌకలను టార్గెట్ చేయబోం

- హూతీల పొలిటికల్ విభాగం సభ్యుడు మొహమ్మద్ అల్ బుఖైతీ వెల్లడి

**సనా, సెప్టెంబర్ 21 :** సౌదీ అరేబియాపై హూతీ తిరుగుబాటుదారుల దాడులతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. మరోవైపు హూతీలపై స్వయంగా దాడులకు దిగే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందన్న వార్తలూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో హూతీలు కీలక ప్రకటన చేశారు. ఎర్ర సముద్రంలో అమెరికా నౌకలను లక్ష్యం చేసుకోబోమన్నారు. ఈ విషయంలో ఇప్పటికే అగ్రరాజ్యంతో చర్చలు జరిపినట్లు హూతీల పొలిటికల్ విభాగం సభ్యుడు మొహమ్మద్ అల్ బుఖైతీ వెల్లడించారు. ఇతర దేశాల నౌకల జోలికి కూడా వెళ్లబోమన్నారు.

'సౌదీని మినహాయిస్తే ఈ ఎర్ర సముద్రంలో మరే ఇతర దేశాల నౌకలను లక్ష్యంగా చేసుకోలేదు. ఇకపై చేసుకోము కూడా. ఇతర దేశాలు మాకు వ్యతిరేకంగా సౌదీ అరేబియాతో చేతులు కలపనంత వరకూ మేము ఎవరి జోలికీ వెళ్లము. లేదంటే ఘర్షణను విస్తరించడానికి సిద్ధంగా ఉన్నాం. ఎర్ర సముద్రాన్ని ఏడెన్ గల్ఫ్ను కలిపే కీలక సముద్ర మార్గమైన బాబ్ అల్-మండేబ్ జలసంధిని మూసివేయాలని అనుకోవట్లేదు. యెమెన్ సహా ప్రతి ఒక్కరికీ జలసంధిలో నౌకాయాన స్వేచ్ఛను కల్పించడమే మా లక్ష్యం' అని బుఖైతీ పేర్కొన్నారు.

కాగా.. ఇరాన్ నాగరికతను తుడిచిపెట్టేలా దాడులు చేస్తామంటూ ట్రంప్ చేసిన బెదిరింపులను ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ తిప్పికొట్టారు. అగ్రరాజ్యం హద్దు మీరితే భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు. టెహ్రాన్ షరతులను వాషింగ్టన్ అంగీకరించే వరకు చర్చల ప్రసక్తే లేదని హార్ముజ్లో రాకపోకలను పునరుద్ధరించే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తమ దేశంపై దాడులకు అమెరికా మళ్లీ సిద్ధమవుతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు.

# హూతీలపై భారీ దాడికి సిద్ధమవుతున్న అమెరికా!

- పశ్చిమాసియా మళ్లీ ఉద్రిక్తం
- ఏదో ఒకటి తేల్చేస్తా: ట్రంప్

**దుబాయ్, సెప్టెంబర్ 21 :** సౌదీ అరేబియాపై హూతీ తిరుగుబాటుదారుల దాడులతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హూతీలపై స్వయంగా దాడులకు దిగే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందన్న వార్తలూ వస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్యాంప్ డేవిడ్లో తన పర్యటనను కుదించుకుని షెడ్యూల్ కంటే ఒక రోజు ముందుగానే శ్వేతసౌధానికి చేరుకోవడం ఈ వార్తలకు మరింత బలాన్నిస్తోంది. హూతీలపై దాడులకు సైనికపరమైన ఎంపికలను క్యాంప్ డేవిడ్ సమావేశంలో ట్రంప్ సమీక్షించినట్లు సీఎన్ఎన్ జాతీయ భద్రతా విశ్లేషకుడు అలెక్స్ ప్లిట్సాస్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

బ్రిటన్లోని రాఫ్ ఫెయిర్ఫోర్డ్ బేస్ నుంచి అమెరికాకు చెందిన అత్యాధునిక బీ-1బీ బాంబర్ యుద్ధ విమానం తాజాగా టేకాఫ్ అయింది. అయితే అది ఎక్కడికి వెళ్తోందనేది తెలియరాలేదు.

**ఏదో ఒకటి తేల్చేస్తా; ట్రంప్**

ఇరాన్తో యుద్ధం విషయంలో ఇక తాను తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ట్రంప్ తెలిపారు. త్వరలో భారీ పరిణామాలు చోటుచేసుకుంటాయన్నారు. హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు.. మధ్యవర్తిత్వ దేశమైన ఖతార్ ద్వారా ఏడు షరతులతో కీలక ప్రతిపాదనను అమెరికాకు ఇరాన్ చేరవేసిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్తో యుద్ధం గురించి ఏదో ఒకటి తేల్చేస్తానన్నారు. ఇరాన్ను పూర్తిగా తుడిచిపెట్టేయడం, ఆ దేశం ఆర్థికంగా చితికిపోయేలా చేయడం లేదా దానితో ఒప్పందం కుదుర్చుకోవడం అనే మూడు ఐచ్ఛికాలపై ట్రంప్ ప్రధానంగా సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## హేతువాద సూర్యుడు!

బావుల్లో తన్నీర్
తాకనివ్వని మూర్ఖుల
చేతులను నడివీధిలో
మణికట్టుతో సహా
నరికిన పురట్చి గండ్రగొడ్డలి ఆయన
గుడి గుమ్మాల్లో
అడుగు పెట్టనివ్వని
అహంకారుల కనుగుడ్లను
తన రేడికల్ సూదితో పొడిచి
ఇరుళ్ చేసిన క్రోధాగ్ని
ఇన్ ది నేమ్ ఆఫ్ గాడ్
బహుజనుల శ్రమను
దోచిన కురుతి వ్యవస్థ గుండెకాయను
చేతులతోనే వెళియే లాగి
కసితీర పిండేసిన సమరశీలి

ఓ తంబి అణగారిన వర్గాల దేహాల్లో
చల్లారిపోయిన ఆ ముర్దా ఖూన్ను
ధమనులు బద్దలయ్యేలా
ఉడికించిన ఇంతికామ్ జ్వాల పెరియార్
అక్షరానికి దూరం చేసి
చదువును దొంగిలించిన ఆతిక్క శక్తిగళ్
తలలను మోకాళ్ల కింద నలిపి
విద్యాదాతగా నిలిచాడు

తీండత్తగాదవర్గళ్ అంటూ మిమ్మల్ని
ఒడుక్కుపట్టవర్గళ్ గా మార్చి
ఊరి వెలుపల నిలబెట్టిన
ఈ జాలిమ్ సమాజ్ వెన్నుపూసను
ఐ విల్ కిక్ హిం డౌన్ స్టైర్ అంటూ
ఒక్క లాత్ మార్తో విరిచి
ఆ కుళ్లిన సమాజపు అస్థిపంజరంపై
మన మక్కళ్ సెల్ఫ్ రెస్పెక్ట్ జయకేతనాన్ని
నిజంగానే ఎగరేసిన
చారిత్రక శిల్పి ఆయన

మహిళలను వంటింటి గులామిగా
కేవలం భోగ వస్తువులుగా
చూసిన లోకాన్ని
వన్ స్ట్రైట్ బ్లోతో
నిలువునా చీల్చి పారేశాడు
ఆడబిడ్డల కాళ్లకు వేసిన
పాట్రియార్కీ బేడీలను
వారి పాదాల చర్మం
ఊడిపోయేలా లాగి పడేసి
ఆ గాయాల నుండి
చిమ్మిన రక్తంతోనే
విడుదలై
సమానత్వ సామ్రాజ్యానికి
పునాది వేసిన రౌద్రమూర్తి ఆయన
మనుషుల్లో హెచ్చుతగ్గులు చూపే
ఈ జాత్ పాత్ కుళ్లిన దేహాన్ని
గోళ్లతో చీల్చి ప్రేగులను
బాహర్ తీసి తగులబెడుతూ
ఇదేం తమాషా కాదు
దిమాగ్ లేని ఆ అంధేరా తలలకు
సర్జరీ చేసిన
పగుత్తరివు సూరియన్ పెరియార్
ఆయన ఆలోచనలు
ఎన్నటికీ ఇమ్మోర్టల్
ఈ నేలపై ప్రతి అణగారిన వాడి
నరాల్లో రక్తం ప్రవహించినంత కాలం
శత్రువుల గుండెలెనక
ఖౌఫ్ పుట్టించే ఇంక్విలాబ్ అయి
ఈ పోరాటం జీవించే ఉంటుంది!

**- సర్వేశ్వరరావు నీలం**
630 4664 725

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@ gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు ఈ పేపర్ కోసం https://www.manamepaper.com/ వెబ్‌సైట్‌లో చూడండి- ఎడిటర్**

# గుర్తింపు అడిగిన చోట.. అవకాశం లేదేంటి?



ఒక మనిషికి తన గుర్తింపుతో జీవించే హక్కు ఉన్నప్పుడు, ఆ గుర్తింపుతోనే విద్య, వైద్యం, ఉపాధి పొందే అవకాశం కూడా ఉండాలి. 2026లో లింగ వైవిధ్యంతో జీవిస్తున్న వారి విషయంలో సమాజం ముందున్న ప్రధాన ప్రశ్న ఇదే. 2014 ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పులో వారి లింగ గుర్తింపును గుర్తించింది. స్వీయ గుర్తింపుకు చట్టపరమైన ప్రాధాన్యం ఇచ్చింది. సమానత్వం, వివక్ష నుంచి రక్షణ, జీవించే హక్కు వంటి రాజ్యాంగ హక్కుల పరిధిలో లింగ గుర్తింపునకూ రక్షణ ఉంటుందని స్పష్టం చేసింది. ఆ తర్వాత ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల హక్కుల పరిరక్షణ చట్టం-2019 అమల్లోకి వచ్చింది. వివక్ష నిషేధం, విద్య, ఉపాధి, నివాసం, వృత్తి శిక్షణ, స్వయం ఉపాధి, ఆరోగ్యసేవలు వంటి అంశాలకు చట్టపరమైన వ్యవస్థను కల్పించింది. చట్టం దిశను నిర్దేశించింది. ఇప్పుడు ఆ హక్కులు పత్రాల్లో మాత్రమే కాకుండా తరగతి గదిలో, ఉద్యోగ స్థలంలో, ఆసుపత్రిలో, ప్రభుత్వ కార్యాలయంలో, కుటుంబంలో కూడా ఆచరణలో కనిపించాల్సిన అవసరం ఉంది. గుర్తింపును అంగీకరించడం మొదటి అడుగు. ఆ గుర్తింపుతో ప్రతిభను నిరూపించుకునే అవకాశం కల్పించడం తదుపరి అడుగు.

2011 జనగణనలో దేశవ్యాప్తంగా 4,87,803 మంది 'ఇతరులు' అనే వర్గంలో నమోదయ్యారు. అయితే ఆ వర్గాన్ని మొత్తం ట్రాన్స్‌జెండర్ జనాభాగా నేరుగా పరిగణించడం సరి కాదు. ఆ వర్గీకరణలో ఇతర కారణాలతో నమోదు చేసుకున్న వ్యక్తులు ఉండే అవకాశం ఉంది. కొంతమంది తమను పురుషుడు లేదా మహిళగా నమోదు చేసి ఉండే అవకాశం కూడా ఉంది. అందువల్ల 2011లో నమోదైన 'ఇతరులు' సంఖ్యను ప్రస్తుత జనాభాకు నేరుగా సమానంగా చూడలేం. 2023 డిసెంబర్ 12న కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, తెలంగాణలో జాతీయ ట్రాన్స్‌జెండర్ పోర్టల్ ద్వారా 1,236 దరఖాస్తులు అందగా, 631 గుర్తింపు ధ్రువపత్రాలు జారీ అయ్యాయి. ఇవి మొత్తం జనాభా సంఖ్యలు కావు. ప్రభుత్వ గుర్తింపు వ్యవస్థలో నమోదైన దరఖాస్తులు, ధ్రువపత్రాల సంఖ్య మాత్రమే. 2026 మే 19న జాతీయ మానవ హక్కుల కమిషన్



జారీ చేసిన ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సంక్షేమంపై సలహా పత్రం-2.0లో రాబోయే జనగణన, జాతీయ సర్వేల్లో ఈ సమాజానికి సంబంధించిన మరింత సమగ్ర సమాచార సేకరణ అవసరాన్ని సూచించింది. సరైన గణాంకాలు ఉంటేనే అవసరాలను అంచనా వేయడం, పథకాలను రూపొందించడం, వాటి ఫలితాలను కొలవడం మరింత సమర్థంగా సాధ్యమవుతుంది.

అంతర్జాతీయ స్థాయిలోనూ ఈ అంశం కేవలం గుర్తింపు ప్రశ్నగా కాకుండా ఆరోగ్యం, మానవ హక్కులు, భద్రత, విద్య, ఉపాధి, సామాజిక భాగస్వామ్యంతో ముడిపడిన అంశంగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతీయ వ్యాధుల వర్గీకరణ వ్యవస్థ పదకొండో సంచికలో లింగ అసమతుల్యతను మానసిక, ప్రవర్తనా రుగ్మతల అధ్యాయం నుంచి 'లైంగిక ఆరోగ్యానికి సంబంధించిన పరిస్థితులు' విభాగానికి మార్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరణ ప్రకారం, ఈ విభాగంలో చేర్చడం ద్వారా లింగ గుర్తింపుకు సంబంధించిన ఆరోగ్య అవసరాలు ఉన్న వారికి అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడటం, ఆరోగ్య బీమా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం కల్పించడం లక్ష్యాల్లో ఒకటి. దేశాల చట్టాలు, విధానాలు, సామాజిక పరిస్థితులు ఒకేలా ఉండవు. అందువల్ల అంతర్జాతీయ అనుభవం నుంచి కనిపించే ముఖ్యమైన అంశం గుర్తింపు ఒక ప్రారంభ దశ మాత్రమే. విద్య, ఆరోగ్యం, ఉపాధి, భద్రత, సామాజిక గౌరవం అందేలా వ్యవస్థలను బలోపేతం చేయడం తదుపరి దశ.

వారి జీవితాల్లో శాశ్వతమైన మార్పు రావాలంటే సంక్షేమాన్ని కేవలం ఆర్థిక సహాయానికి పరిమితం చేయకూడదు. విద్య నుంచి ఉపాధి వరకు ఒక నిరంతర అవకాశ వ్యవస్థగా మార్చాలి. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల హక్కుల పరిరక్షణ చట్టం-2019 సమగ్ర విద్య, వృత్తి శిక్షణ, స్వయం ఉపాధి, ఆరోగ్య సేవలకు ప్రాప్యత వంటి అంశాలపై ప్రభుత్వ చర్యలకు చట్టపరమైన ఆధారాన్ని కల్పించింది. జాతీయ స్థాయిలో ఈ వర్గం కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి, వైద్య సదుపాయాలు, ఆర్థిక అనుసంధానం వంటి అంశాలను కలుపుకున్న సంక్షేమ కార్యక్రమాలు అమల్లో ఉన్నాయి. 2026 మేలో జాతీయ మానవ హక్కుల కమిషన్ విద్య, ఆరోగ్యం, ఆస్తి, ఉద్యోగ స్థలాలు, న్యాయ హక్కులు, పోలీసు వ్యవస్థ, ఆశ్రయ గృహాలు వంటి కీలక రంగాల్లో చర్యలను సూచించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం కూడా ప్రభుత్వ విధాన చర్చలో భాగమైంది.

ఒక వ్యక్తి ప్రభుత్వ సహాయం కోసం జీవితాంతం ఎదురు చూడాల్సిన పరిస్థితి కాకుండా, విద్యను పూర్తి చేసి, నైపుణ్యం సంపాదించి, ఉద్యోగం లేదా స్వయం ఉపాధితో తన జీవితాన్ని తానే నిర్మించుకునే స్థితి రావాలి. సంక్షేమ పథకాలు తక్షణ అవసరాలను తీర్చగలవు. కానీ దీర్ఘకాలిక మార్పుకు నాణ్యమైన విద్య, వృత్తి శిక్షణ, ఉద్యోగ అవకాశాలు, సురక్షితమైన పని వాతావరణం, ఆరోగ్య సేవలు, సామాజిక అంగీకారం అవసరం. ఒక వ్యక్తి తన ప్రతిభతో ముందుకు వెళ్లే పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వ సహాయం కూడా మరింత ఫలప్రదంగా మారుతుంది. వాళ్లకూ కలలున్నాయి. మనం అవకాశాలిస్తున్నామా? ఈ ప్రశ్నకు సమాధానం పథకాల సంఖ్యలో మాత్రమే కాదు. ఆ పథకాల ద్వారా ఎంతమంది గౌరవంగా తమ జీవితాలను తామే నిర్మించుకోగలుగుతున్నారన్న దాంట్లోనూ ఉంటుంది. ప్రభుత్వం ఇవ్వాల్సింది కేవలం సహాయం కాదు.. స్వయం నిలబడే అవకాశం. సమాజం చూపాల్సింది జాలి కాదు. సమాన గౌరవం. చట్టం గుర్తింపును ఇచ్చింది. ఇప్పుడు ఆ గుర్తింపుకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రత, గౌరవం జతకావాలి. అప్పుడే హక్కు కాగితంపై ఉన్న మాట కాకుండా జీవితంలో కనిపించే వాస్తవంగా మారుతుంది.

**- ఫిరోజ్ ఖాన్**
9640466464

# ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్

భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ 1969 నాటి తొలి, మలి దశ ఉద్యమాలలో కీలక పాత్రలు వహించిన, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ. ఏక కాలంలో నాలుగు భిన్నమైన, అంతర్గత సంబంధం కలిగి ఉన్న ప్రజా ఉద్యమాలతో ఆయన జీవితం ముడివడి ఉన్నది. అవి వరుసగా నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, ప్రత్యేక తెలంగాణోద్యమం. వాస్తవానికి తెలంగాణ ఉద్యమానికి ఆయన ఆది గురువు. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా త్యజించిన త్యాగశీలి. తెలంగాణ వాసుల కష్టాలు తీరాలంటే, ప్రత్యేక రాష్ట్ర సాధన తప్ప వేరే మార్గం లేదని భావించి, అందుకు వివిధ మార్గాలలో నిరసన స్వరాలు వినిపించాడు. ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో 1915 సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ జన్మించాడు. ప్రాథమిక విద్య ఆసిఫాబాద్‌లో, హైదరాబాద్‌లో న్యాయ శాస్త్ర విద్య పూర్తి చేసి, 1948లో న్యాయవాదవృత్తి చేపట్టాడు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన, దేశంలోని అంతర్భాగమైన నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ, నిజాం నిత్య అకృత్యాలకు లోనైన దుస్థితిలో తెలంగాణ విమోచనోద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించాడు. 1947 డిసెంబర్ 4న నిజాం ప్రభువుపై బాంబులు విసిరిన నారాయణరావు పవార్ బృందంలో కొండా లక్ష్మణ్ కూడా నిందితుడే. కొంతకాలం అజ్ఞాతంగా ఉన్నాడు. నిజాం నిరంకుశ పాలనపై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి, తిరుగుబాటు బావుటా ఎగురవేసి, తొలుదొలుత వ్యూహ రచన చేసింది బాపూజీయే. 1952 లో తొలిసారి ఆసిఫాబాద్ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి, శాసనసభలో అడుగు పెట్టాడు. 1957లో చిన్న కొండూరు నుండి గెలుపొంది శాసనసన డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించాడు. 1962లో స్వల్పతేడాతో ఓటమి పాలైనా, ప్రత్యర్థి అక్రమాలతో గెలిచారని కేసు పెట్టి, విజయం సాధించాడు. 1967లో భువనగిరి నుండి గెలిచాడు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినెట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత సీఎం పదవికోసం పీవీ నరసింహారావుతో పోటీ పడ్డాడు. సీఎం పదవి దక్కనందుకు గవర్నర్‌గా నియమిస్తామని నాటి ప్రధాని ఇందిరా గాంధీ పిలిచిచెపితే, సున్నితంగా తిరస్కరించాడు. కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ఉంటూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ పక్షపాతిగా ఉద్యమ ఉధృతి కోసం రాజీనామా



చేశాడు. 1969 మార్చి 27న తన రాజీనామాను ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేసిండు. దాన్ని ఆమోదిస్తున్నట్లు సీఎం ప్రకటించిండు. ఈ రాజీనామా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఒక చారిత్రక మలుపు తిప్పిందని చెప్పవచ్చు. 1972లో భువనగిరి నుండి విజయం కైవసం చేసుకున్నాడు. 1973లో పాములపర్తి వేంకట నరసింహారావు తదనంతరం ముఖ్యమంత్రి అయ్యే అవకాశం గడప తొక్కిన , ఇందిరా గాంధీ ఒప్పుకున్నా, నాటి హోంమంత్రి ఉమా శంకర్ దీక్షిత్ పట్టు వల్ల వెంగళరావుకు ముఖ్యమంత్రి అయ్యే ఛాన్స్ దొరికింది. 1958లో హుస్సేన్‌సాగర్ తీరాన భూమి కొనుక్కుని జలదృశ్యం నిర్మించుకోగా, 2002లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయించగా, కోర్టు కెళ్ళి తనకు అనుకూల తీర్పు పొందాడు. చివరకు 97వ సంవత్సరంలో 2012 సెప్టెంబర్ 21న మరణించగా, జలదృశ్యం లోనే అంత్య క్రియలు జరిగాయి. 1952లో ముల్కీ ఉద్యమంతో తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించి, ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి రాజీనామా చేసి, 97 ఏళ్ల పండు ముదుసలి వయసులో, ఎముకలు కొరికిన చలిని లెక్క చేయక ఢిల్లీలో దీక్షచేసి, గాంధీ మార్గంలో శాంతియుత పోరాటాన్ని ఎంచుకుని, బాపూజీగా పిలువబడే కొండా లక్ష్మణ్, తన ఆస్తులను, జీవితాన్ని ధారబోసి, కొండంత గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు నొందాడు. 2000లో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్‌ను ప్రోత్సహించడమే కాదు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారు. ఇక్కడే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. నాటి నుంచి అశోక్ నగర్‌లోని అద్దె ఇంటిలోనే కొండా లక్ష్మణ్ బాపూజీ నివసించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, మూడు తరాల వారధి ఉన్న తెలంగాణ రాష్ట్ర అలుపెరుగని, అవిశ్రాంత పోరాట యోధుడు బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి ప్రాతఃస్మరణీయుడు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

## నిశ్శబ్దంగా ఉండిపోకు

ఇప్పుడు ఆమె ఎందుకో
మాటలను పూర్తిగా మరిచిపోయింది
వెలుగును చీకట్లు మింగేసినట్టు
ఇప్పుడు ఆమె నిశ్శబ్దాన్ని మింగేసింది
చిన్న పిల్లోడు జాతరలో కాట కలిసినట్టు
ఇప్పుడు ఆమె మా ఇంటిని కూడా కాటకలిసింది

చిన్న హాస్యపు గుళికను విసిరితేనే
పత్తి పువ్వోలే పక్కున నవ్వే ఆమె
ఇప్పుడు మాట్లాడని పర్వతంలా

ఎక్కడో ఒంటరిగా ఉండిపోయింది
కదిలిస్తే కుండపోతలా కురిసే మాటలు
ఇప్పుడు ఎక్కడో ఆగిపోయినవి

ఇప్పుడు తనకు తానే అంతర్యుద్ధం చేస్తూ
అరణ్యంలో మౌన .మునిలా మారిపోయింది
కర్పూరంలా కరిగిపోయే ఆమె మనసు ఇప్పుడు
ఇంకిపోయిన సముద్రమయింది

నువ్వు నింగిలా నిశ్శబ్దంగా ఉండిపోకు
నా ఎదపై కోకిల గొంతై వినిపించు
నువ్వు సముద్రం లా ఉండిపోకు
నా దాహాన్ని తీర్చే నదిలా మారిపో
నేలలా మౌనంగా ఉండిపోకు
నా జీవిత గాలి పటానికి దారంలా సాగిపో


నది సముద్రాన్ని వదలదు
ఆకాశం భూమిని మరవదు
మన మధ్య ఎడబాటు తగదు

**- తాటిపాముల రమేష్ (తార)**
7981566031

# సీక్రెట్ డేటింగ్ ఉచ్చు.. కుటుంబంలో చిచ్చు!

చేతిలో సెల్‌ఫోన్.. తెరపై పరిచయం.. మాటల్లో మమకారం.. ఆపై రహస్య చాటింగ్! ఒక్క క్లిక్‌తో మొదలయ్యే పరిచయం ఎటు దారి తీస్తుందో తెలియదు. ఫొటో, వీడియో, డబ్బు, బ్లాక్‌మెయిల్ దాకా చేరితే ఒక వ్యక్తి సమస్య కాస్తా కుటుంబ సమస్యగా మారుతుంది. ప్రేమ కోసం వెతికిన పరిచయం..మోసానికి బాట వేస్తే? నమ్మకం పేరుతో వ్యక్తిగత వివరాలు రాబట్టి, ఆ తర్వాత అదే సమాచారాన్ని ఆయుధంగా మార్చితే? సీక్రెట్ డేటింగ్ పేరుతో పెరుగుతున్న డిజిటల్ పరిచయాలను ఇక వ్యక్తిగత వ్యవహారంగా మాత్రమే చూసే పరిస్థితి లేదు. గ్లీడెన్ వెల్లడించిన నగరాల వారీ వినియోగదారుల గణాంకాల్లో బెంగళూరుకు 18 శాతం, హైదరాబాద్‌కు 17 శాతం, ఢిల్లీకి 11 శాతం, ముంబైకి 9 శాతం, పుణెకు 7 శాతం వాటా ఉంది. భారత వినియోగదారుల్లో 65 శాతం పురుషులు, 35 శాతం మహిళలు కాగా, రెండేళ్లలో మహిళల భాగస్వామ్యం 148 శాతం పెరిగిందని సంస్థ తెలిపింది. ఈ గణాంకాలు ఒకే వేదికకు సంబంధించినవే. అయినా రహస్య పరిచయాల కోసం ప్రత్యేక డిజిటల్ వేదికలకు పెరుగుతున్న ఆదరణ కుటుంబ సంబంధాలపై కొత్త ప్రశ్నలు లేవనెత్తుతోంది. దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో 4.5 కోట్లకు పైగా భారతీయులు సీక్రెట్ లేదా డిస్క్రీట్ డేటింగ్ వేదికలను ఉపయోగించినట్లు లేదా పరిశీలించినట్లు ఒక నివేదిక పేర్కొంది. ఒక్క ఏడాదిలోనే 1.6 కోట్ల కొత్త నమోదులు జరిగినట్లు తెలిపింది. పరిచయం నేరం కాదు.. పరిచయాన్ని మోసానికి, బెదిరింపులకు, డబ్బు దోపిడీకి ఉపయోగించడమే అసలు ప్రమాదం.

తెలంగాణలో 2025లో డేటింగ్ యాప్ మోసాలకు సంబంధించి 569 మంది బాధితులు ఫిర్యాదు చేసి, రూ.2.81 కోట్ల నష్టం జరిగినట్లు నివేదించబడింది. బాధితుల్లో 61 శాతం మంది 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్కులేనని గణాంకాలు చెబుతున్నాయి. పెళ్లి పేరుతో నమ్మించడం, విదేశీయులమని చెప్పి సంబంధాలు పెంచడం, నకిలీ పెట్టుబడులు చూపించడం, క్రిప్టోకరెన్సీ పేరుతో డబ్బు తీసుకోవడం, సన్నిహిత వీడియోలను అడ్డుపెట్టి బెదిరించడం వంటి పద్ధతులు నమోదయ్యాయి. డేటింగ్ యాప్లో మొదలైన పరిచయం డేటింగ్ దగ్గరే ఆగడం లేదు. డబ్బు, వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, వీడియోలు దొరికితే అదే మోసగాళ్లకు కొత్త ఆయుధంగా మారుతోంది. అయితే నమోదైన ఘటనల్లో యువతులు, యువకులు, ఉద్యోగులు, వివాహితులు, కొత్త పరిచయాల కోసం డిజిటల్ వేదికలను ఆశ్రయించే వ్యక్తులు వివిధ రకాలుగా లక్ష్యంగా మారుతున్నారు. నకిలీ ఫొటోతో ప్రొఫైల్ సృష్టించడం.. కొద్దిరోజుల్లోనే ఆప్యాయత పెంచడం.. వ్యక్తిగత విషయాలు రాబట్టడం.. వీడియో కాల్కు ఒప్పించడం.. ఆ దృశ్యాలను రికార్డు చేయడం.. ఆపై డబ్బు డిమాండ్ చేయడం.. ఇదే తరహా మోసాల్లో కనిపించే పద్ధతి. ఏ పేరుతో పరిచయం మొదలైనా, చివరికి వ్యక్తిగత సమాచారం కోసం వల వేయవచ్చన్నదే హెచ్చరిక. హైదరాబాద్ పోలీసులు డేటింగ్ ఫ్రాడ్స్, హనీట్రాప్, ఫేక్ ప్రొఫైల్స్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, గోప్యత ఉల్లంఘన వంటి సైబర్ నేరాలపై హెచ్చరిస్తున్నారు. అపరిచితుడితో వీడియో కాల్ చేయడం, వ్యక్తిగత ఫొటోలు పంపడం, గుర్తింపు పత్రాలు లేదా బ్యాంకు వివరాలు పంచుకోవడం ప్రమాదకరం.



తాజాగా 'రెంట్-ఎ-బాయ్‌ఫ్రెండ్' పేరుతో ముందస్తు బుకింగ్ లేదా సెక్యూరిటీ డిపాజిట్ అడిగి, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి బ్లాక్‌మెయిల్ చేసే మోసాలపై కూడా హెచ్చరికలు వచ్చాయి.

ఈ ముప్పు పెద్దలతోనే ఆగడం లేదు. చిన్నారులను లక్ష్యంగా చేసుకుని లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. డీప్‌ఫేక్, కృత్రిమ మేధ (ఏఐ) సాధనాలు అందుబాటులోకి రావడంతో నిజమైన చిత్రాలను మార్ఫింగ్ చేయడం, నకిలీ చిత్రాలతో బెదిరించడం వంటి ముప్పులు పెరిగాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారుల లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను ప్రోత్సహించే ప్రకటనలపై కేంద్రం, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్సీపీసీఆర్) దృష్టి సారించిన నేపథ్యంలో మెటా భారత దర్యాప్తు సంస్థలకు చిన్నారుల భద్రతకు సంబంధించిన కేసులను నేరుగా నివేదించేందుకు అంగీకరించింది. సమాచారం అందడం మొదటి అడుగు మాత్రమే; దానిపై వేగంగా దర్యాప్తు జరగడం, బాధిత చిన్నారిని రక్షించడం, నేరపూరిత దృశ్యాల వ్యాప్తిని అడ్డుకోవడం అంతే కీలకం. ముఖ్యంగా చిన్నారులకు సంబంధించిన అశ్లీల కంటెంట్ విషయంలో 'ఫిర్యాదు వచ్చిన తర్వాత తొలగించడం' సరిపోదు. వ్యాప్తి మొదలయ్యే ముందే గుర్తించి అడ్డుకునే సామర్థ్యం ఉండాలి. వ్యాపారం చేసే హక్కు ఉన్నట్టే, సమాజాన్ని కాపాడే బాధ్యత కూడా వేదికలపై ఉంటుంది. మెటా తాజా నిర్ణయం ఆ దిశగా ఒక ముందడుగు కావచ్చు. కానీ అది ముగింపు కాదు.

రహస్య పరిచయం.. దాపరికం.. అబద్ధం.. వ్యక్తిగత చిత్రాల మార్పిడి.. డబ్బు లావాదేవీ.. చిన్నచిన్న చెడు విత్తనాలు ఒకదానికొకటి పెన వేసుకుంటేనే మహావృక్షం రూపుదిద్దుకుంటుంది. ఇంట్లోనూ అంతే. ఆ మార్పును కుటుంబం గమనించకపోతే, శ్రద్ధ చూపకపోతే, 'ఏమవుతుందిలే' అంటూ ఉపేక్షిస్తే.. చివరకు అదే కుటుంబాన్ని చుట్టుముట్టే ప్రమాదం ఉంది. అందుకే తల్లిదండ్రులు పిల్లలతో, భార్యాభర్తలు ఒకరితో ఒకరు, కుటుంబ సభ్యులు పరస్పరం మాట్లాడు కోవాలి. నిఘా కేంద్రం కాకూడదు. అనుమానం పెంచడం కాదు.. నమ్మకాన్ని పెంచే సంభాషణ మొదలు పెట్టడం ముఖ్యం. పిల్లలు ఆన్‌లైన్‌లో ఎవరితో మాట్లాడుతున్నారో తెలుసుకోవాలి; అదే సమయంలో వారిని భయపెట్టకుండా, సమస్య వచ్చినప్పుడు చెప్పుకునే ధైర్యం కల్పించాలి. ఆధారాలను భద్రపరచి వెంటనే పోలీసులను ఆశ్రయించడం అవసరం. తెలంగాణలో సైబర్ నేరాల విస్తృతి పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సైబర్ నేరాలు భవిష్యత్తులో అతిపెద్ద సవాల్‌గా మారుతున్నాయని హెచ్చరించారు. సమస్యను కేవలం డేటింగ్ యాప్ వరకు కుదించలేం. డిజిటల్ ప్రపంచంలో మనిషి గోప్యత, డబ్బు, గౌరవం, కుటుంబ బంధం అన్నీ ఒకే తెరపై ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడింది.

అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్లను అంగీకరించకపోవడం, వ్యక్తిగత ఫొటోలు లేదా వీడియోలు పంపకపోవడం, ఓటీపీలు, పాస్వర్డ్లు పంచుకోకపోవడం, అనుమానాస్పద లింకులు తెరవకపోవడం, డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తికి డబ్బు పంపకపోవడం వంటి సాధారణ జాగ్రత్తలే తొలి రక్షణ గోడ. కుటుంబం నిందించే స్థలం కాకుండా అండగా నిలిచే స్థలంగా మారాలి. పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇచ్చినంత మాత్రాన డిజిటల్ భద్రత నేర్పినట్టుకాదు. పాఠశాలల్లో సురక్షిత ప్రవర్తనపై అవగాహన, ఇళ్లలో సంభాషణ, వేదికల్లో పటిష్టమైన భద్రతా వ్యవస్థలు.. ఈ మూడూ కలిసినప్పుడే రక్షణ గోడ బలపడుతుంది. సంబంధాల్లో వ్యక్తిగత స్వేచ్ఛకు స్థానం ఉంది. కానీ స్వేచ్ఛకు తోడు బాధ్యత, డిజిటల్ వివేకం కూడా ఉండాలి. సాంకేతికతను ఆపడం సాధ్యం కాదు. దాని దుర్వినియోగాన్ని అడ్డుకోవడం మాత్రం సాధ్యం. ఒక అపరిచిత పరిచయం ఎప్పుడు నమ్మకంగా మారుతుందో, ఆ నమ్మకం ఎప్పుడు మోసగాడి ఆయుధంగా మారుతుందో గుర్తించడం కష్టం. అందుకే ప్రతి క్లిక్ ముందు ఒక్కసారి ఆలోచించాలి. పిల్లల చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే పక్కనే సంస్కారం ఉండాలి. పెద్దల చేతిలో డేటింగ్ యాప్ ఉంటే పక్కనే వివేకం ఉండాలి. కుటుంబాన్ని కాపాడేది కేవలం తలుపులు తాళాలు కాదు. పరస్పర నమ్మకం, సంభాషణ, డిజిటల్ జాగ్రత్త. సీక్రెట్ డేటింగ్ ఉచ్చు బయట కనిపించకపోవచ్చు.. కానీ అప్రమత్తమైన కుటుంబం దానికి చిక్కకుండా నిలబడగలదు.

**- శ్రీశైలం దూడం**
9133947176



# భారీ వర్షాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని అలెర్ట్ చేసిన హోం మంత్రి అనిత

విశాఖపట్నం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాబోయే రెండు రోజుల్లో తీవ్ర వాయుగుండంగా బలపడి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం ఉన్నత స్థాయి అత్యవసర సమీక్ష నిర్వహించారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన ముందస్తు భద్రతా చర్యలపై దిశానిర్దేశం చేశారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఒడిశాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వంశధార, నాగావళి నదుల ప్రవాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఒడిశా సరిహద్దు జిల్లాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్లను 24 గంటలూ అందుబాటులో ఉంచి, క్షేత్రస్థాయి అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా నిత్యావసరాలు, వైద్యం, ఇతర అత్యవసర సదుపాయాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తీరప్రాంత, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. పొంగిపొర్లే వాగులు, ప్రమాదకరమైన కాజ్వేలు, ముంపు ప్రాంతాల వద్ద తప్పనిసరిగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాణనష్టం జరగకుండా వాహనాలు, ప్రజల రాకపోకలను కట్టడి చేయాలని సూచించారు. ఈ తీవ్ర వాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకు 50 నుండి 60 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. చెట్లు, భారీ హోర్డింగ్స్, పాతబడిన శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండరాదని సూచించారు. ప్రజలందరూ ప్రభుత్వం జారీ చేసే అధికారిక సూచనలను పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోం మంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.

# జనసేనలో చేరిన మాజీ కోఆప్షన్ సభ్యుడు గాబు కృష్ణ

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన చేరికలపై చర్చనీయాంశం



శంఖవరం, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): శంఖవరం మండలానికి చెందిన వైకాపా నేత, మండల ప్రజా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు గాబు కృష్ణ జనసేన పార్టీలో చేరారు.కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో కత్తిపూడిలోని హోటల్ గోకులంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో గాబు కృష్ణ జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. గతం లో శంఖవరం మండలంలో రాజకీయంగా చురుకైన నేతగా ఉన్న గాబు కృష్ణ జనసేనలో చేరడంతో మండల రాజకీయాల్లో ఈ పరిణమాలు ఆసక్తిగా నెలకున్నాయి. మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు మరియు మాజీ కోఆప్షన్ సభ్యుడు గాబు కృష్ణ జనసేన పార్టీలో చేరడంతో ప్రత్తిపాడు నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యచరణ ఏవిధంగా ఉండబోతుందో చర్చనీయాంశంగా మారింది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## పీజీఆర్ఎస్ లో అధికారులను ఆదేశించిన జేసీ గొబ్బిళ్ల విద్యాధరి

## వివిధ సమస్యలపై 450 వినతులు సమర్పించిన ప్రజలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఎస్డీసీలు టి. గోవిందు, శేషశైలజ, ఏడీసీ రమణమూర్తిలతో కలిసి ఆమె ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సకాలంలో పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రజలు వివిధ సమస్యలపై



మొత్తం 450 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 56, జీవీఎంసీవి 108, పోలీస్ శాఖకు చెందివని 31 ఇతర శాఖలకు సంబంధించినవి 255 ఉన్నాయి.

# నేడు జాతీయ విచారణా సంస్థ (ఎన్.ఐ. ఏ)ప్రత్యేక ట్రయల్ కోర్టు ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): ఈ నెల 22న జాతీయ విచారణా సంస్థ (ఎన్.ఐ.ఏ) ప్రత్యేక ట్రయల్ కోర్టును వర్చువల్ గా ప్రారంభించ నున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రత్యేక ట్రయల్ కోర్టు ను హై కోర్టు జడ్జి మరియు విశాఖపట్నం అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అయిన జస్టిస్ బట్టు దేవానంద్ , హై కోర్టు జడ్జి జస్టిస్ రవి చీమలపాటి మంగళవారం సాయంత్రం 5 గంటలకు వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు విశాఖపట్నం బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు.

# 25న డీ-వార్మింగ్ డేను పకడ్బందీగా నిర్వహించండి

## జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు




విశాఖపట్నం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): పిల్లల్లో నులిపురుగుల నిర్మూలన లక్ష్యంగా ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న డీ-వార్మింగ్ డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో డీ-వార్మింగ్ డే కార్యక్రమం అమలుపై సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 5,74,496 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందించాలని ఆదేశించారు. పిల్లలు మధ్యాహ్న భోజనం చేసిన అరగంట తర్వాత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి చిన్నారికి మాత్ర అందేలా విద్య, వైద్య, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఒక వేళ 25న తీసుకోలేని పిల్లలకు అక్టోబర్ 5న నిర్వహించే మాప్అప్ రౌండ్లో తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఆర్. రమేష్, డీసీహెచ్ఎస్ డా. నరేంద్ర సింగ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. హారిక, ఎస్డీసీ గోవిందు, డిఇఓ ప్రేమ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు దంపతులు



సింహాచలం, సెప్టెంబర్ 21: సింహాచలం శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ దంపతులు సోమవారం దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ పర్యవేక్షణ అధికారి జి.వి.ఎస్.కె. ప్రసాద్ సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ సంప్రదాయాలను అనుసరించి ముందుగా మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని స్వామివారి దర్శనం చేసుకున్నారు.స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కరకదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# 25న శ్లోక పాకల కూచిపూడి నాట్య రంగప్రవేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): నగరానికి చెందిన యుక కూచిపూడి నర్తకి శ్లోక పాకల 'కూచిపూడి' నాట్య రంగప్రవేశం 25వ తేదీ శుక్రవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో జరుగనుంది. భారత్ నృత్యోత్సవ్, వైశాఖి నృత్యోత్సవ్ వంటి ప్రామాణికమైన జాతీయ, అంతర్జాతీయ నృత్యోత్సవాల నిర్వహణతో నగర ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేస్తున్న ఐఎస్ఓ గుర్తింపు కలిగిన సంస్థ నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ ప్రిన్సిపల్ నాట్యశ్రీ కేవీ లక్ష్మి శుశ్రూషలో సుశిక్షితురాలైన శ్లోక గీతం డీమ్డ్ టుబి యూనివర్శిటీలో బి.టెక్ (సి.ఎస్.ఈ) చివరి సంవత్సరం విద్యార్థిని. అంతేకాకుండా ఆమె ఎన్సీసీ క్యాడెట్ చదువులోనూ ముందంజలో ఉంటుంది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనే సామెతకు ఆమె జీవితం అద్దం పడుతుంది. అతి పిన్న వయస్కురాలిగా బుడిబుడి అడుగుల నాడే శ్లోక నాట్యంలో ఓనమాలు దిద్దడం ఆరంభించారు. శాస్త్రీయ నృత్యాన్ని అభ్యసించడం, ఆకళింపు చేసుకోవడంలో ఆమెది మూడు తరాల అనువంశిక వారసత్వం. తల్లి వైజయంతి పాకల 14 ఏళ్లపాటు నిరాఘాటంగా టేకుమళ్ల శ్యామల వద్ద కూచిపూడి నాట్యం నేర్చుకున్నారు. ఆమె అమ్మమ్మ శశికళ పెద్దాడ కూడా అంకితభావం కలిగిన కూచిపూడి నాట్యకారిణి. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించి యువ నాట్యకారిణి శ్లోకను ఆశీర్వదించడానికి దేశం నలు చెరగుల నుంచి సంగీత నాటక అకాడెమీ అవార్డు, పద్మశ్రీ పురస్కార విజేతలైన ప్రఖ్యాత నర్తకీ విదుషీమణులు హాజరుకానున్నారు. మణిపురీ నాట్య శిఖరం డాక్టర్ దర్శనా ఝువేరీ, డాక్టర్ కళా కృష్ణ , కళారత్న హరి రమమమూర్తి, తదితరులు రానున్నారు. దేశంలో పేరెన్నికగన్న నృత్యోత్సవ నిర్వాహకులు సాయి వెంకటేష్, అనుపమా మోహన్, డాక్టర్ పి. రమాదేవి, డాక్టర్ సజనీ వల్లభనేని, చిత్రా సుకుమారన్, ఎం. భారతి, ప్రొఫెసర్ సుదీప్త, రైటర్స్ అకాడెమీ ఛైర్మన్ వి.వి. రమణ మూర్తి అతిథులుగా పాల్గొంటారు. కళాప్రియులంతా సకాలంలో తమ మొబైల్ ఫోన్లను నిశ్శబ్ధంలో ఉంచి ప్రదర్శనకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చూడాలని ఎన్ఎండీఏ వ్యవస్థాపక అధ్యక్షులు ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల సాంస్కృతిక మాసపత్రిక సంపాదకులు బిఆర్ విక్రమ్ కుమార్ సూచించారు.



# డీఎస్సీ స్కా సీబీఐ విచారణకు చంద్రబాబు, లోకేష్ సిద్ధమా?

తాడేపల్లి,సెప్టెంబర్,21,(మనం ప్రతినిధి): డీఎస్సీ స్పోర్ట్స్ కోటా పేరిట అర్హులను ముంచి, పోస్టులను బరితెగించి అమ్ముకున్న కూటమి ప్రభుత్వం.. ఆ అక్రమాలను ప్రశ్నిస్తే 'యువగళం' గూండాలతో దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని వైయస్సార్సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద శాంతియుతంగా వినతిపత్రం ఇచ్చేందుకు ముందే సమాచారం ఇచ్చినా నిరాకరించిన పోలీసులు, మరోవైపు శాప్ కాంపౌండ్లోనే స్పోర్ట్స్ కోటా టీచర్లకు టెంట్లు, మైకులు వేసి రక్షణ కల్పించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాలను రప్పించి తమ పార్టీ శ్రేణులపై దౌర్జన్యాలకు పాల్పడటం ముమ్మాటికీ ప్రభుత్వ ప్రాయోజిత దాడేనని, ఈ దారుణాలపై కూటమి సర్కారు ప్రజలకు సమాధానం చెప్పితీరాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డిఎస్సీ ఇంతటి పెద్ద స్థాయి స్కామ్ కావడంతోనే కింది స్థాయి అధికారులను అడ్డుపెట్టుకుని, ఏ తప్పూ జరగలేదంటూ దబాయించి బుల్డోజ్ చేసేందుకు ఈ వెన్నుపోటు కూటమి సర్కారు బరితెగించి ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ నియామకాల్లో భారీగా అక్రమాలు, పోస్టుల బేరసారాలు జరిగాయన్నది పచ్చి నిజమని, ఈ కుంభకోణంలో నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రధాన సూత్రధారులుగా ఉన్నారని స్పష్టం చేశారు. 3.5 లక్షల మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును కాలరాస్తున్న ఈ దుర్మార్గపు విధానాలపై మేధావులు, ప్రజా సంఘాలు, బాధితులు ఏకమై గళమెత్తాలని, ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.


# విజయవాడలో 51వ సబ్జూనియర్ జాతీయ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ ఎస్. భరణి తెలిపారు. బాస్కెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ఏర్పాట్లపై సోమవారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలోని స్పోర్ట్స్ భవన్లో సంబంధిత శాఖల అధికారులతో ఎస్.భరణి సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరంలోని పలు క్రీడా వేదికల్లో పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్.భరణి తెలిపారు. ప్రధానంగా ఆర్టీసీ కాలనీ-మేరీస్ స్టెల్లా కాలేజ్ ఇండోర్ స్టేడియం, పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, పటమట - కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు సంబంధిత ఇతర క్రీడా వేదికల్లో పోటీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోటీల నిర్వహణలో వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ప్రతి శాఖ తరఫున ఒక నోడల్ అధికారిని తక్షణమే నియమించి బాధ్యతలు అప్పగించాలని ఎస్. భరణి ఆదేశించారు. అన్ని శాఖల నోడల్ అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన సమగ్ర కాంటాక్ట్ జాబితాను సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. వేదికల వద్ద పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్. భరణి సూచించారు. వేదికల వద్ద చెత్త సేకరణకు ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి వాహనాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మేరీస్ స్టెల్లా కాలేజ్ సహా అన్ని వేదికల వద్ద అవసరమైన సంఖ్యలో పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. టోర్నమెంట్ పూర్తయ్యే వరకు వేదికల వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్లు, ప్రచార సామగ్రికి ఎలాంటి ఆటంకం కలగకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో కూడా మ్యాచ్లు నిర్వహించనున్న నేపథ్యంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి వేదిక వద్ద మూడు బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పటమట ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ కోర్టు లైటింగ్ను బాస్కెట్ బాల్ టోర్నమెంట్కు అనుగుణంగా సెప్టెంబర్ 25 నాటికి సిద్ధం చేయాలని ఎస్.భరణి సూచించారు. ఫ్లడ్లైట్లు, అదనపు విద్యుత్ లోడ్, ఇతర లైటింగ్ సదుపాయాలను అవసరమైన మేరకు మెరుగుపరచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు విద్యుత్ శాఖ, సంబంధిత సాంకేతిక సిబ్బంది వేదికల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్రీడాకారుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్. భరణి సూచించారు. ప్రతి వేదిక వద్ద రెండు అంబులెన్సులు, వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. క్రీడాకారుల వయస్సు ధ్రువీకరణకు అవసరమైన సందర్భాల్లో ఎక్స్రే సదుపాయంతో కూడిన వైద్య సేవలను, డెంటిస్టులు, ఆర్థోపెడిక్ వైద్యులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రముఖ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుని వారి సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు.

మేరీస్ స్టెల్లా కాలేజీలోని వంట ప్రదేశం, పటమట ఇండోర్ స్టేడియం తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను పూర్తిస్థాయిలో పరిశీలించాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే నిష్క్రమణ మార్గాలను ముందుగానే గుర్తించి, అవి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రాంగణాల్లో నిర్వహించే మ్యాచ్ల కారణంగా విద్యార్థుల తరగతులకు ఎలాంటి అంతరాయం కలగకుండా షెడ్యూల్ రూపొందించాలని ఎస్. భరణి సూచించారు. మ్యాచ్లను ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు, అలాగే సాయంత్రం వేళల్లో నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. మైక్ సౌండ్, అనౌన్స్మెంట్లు తక్కువ శబ్దంతో ఉండేలా చూసుకోవాలని, పాఠశాలల విద్యా కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టోర్నమెంట్కు సంబంధించిన మ్యాచ్ షెడ్యూల్ను ముందుగానే పాఠశాల యాజమాన్యాలకు లేఖ ద్వారా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. టోర్నమెంట్కు సంబంధించిన తాజా వివరాలు, మ్యాచ్ల నిర్వహణ, ఫలితాలు తదితర సమాచారాన్ని మీడియాకు క్రమం తప్పకుండా అందించాలని ఎస్. భరణి సూచించారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు డీఎస్డీఓ, బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు మీడియా ప్రతినిధులకు టోర్నమెంట్కు సంబంధించిన వివరాలను వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించడం ద్వారా విజయవాడ నగరానికి మంచి గుర్తింపు వచ్చేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్. భరణి సూచించారు. క్రీడాకారులు, కోచ్లు, అధికారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రత, వైద్య సేవలు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, టోర్నమెంట్ ప్రారంభానికి అన్ని వేదికలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, డిఇఓ చంద్రకళ, డి ఎం హెచ్ ఓ డా.ఏ. శ్రవణ్ బాబు, ఎలక్ట్రికల్ ఏడి రామకృష్ణ, బాస్కెట్ బాల్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయమైన డిజైన్తో ఏఐ ప్లస్ నోవా 2 పవర్




విశాఖపట్నం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): ఏఐ ప్లస్ స్మార్ట్ఫోన్, తన నోవా 2 సిరీస్లో భాగాంగా, తాజా స్మార్ట్ఫోన్ అయిన నోవా 2 పవర్ 5 జీ ని లాంచ్ చేసింది. అత్యాధునిక డిజైన్, విశ్వసనీయమైన పనితీరు, ఎక్కువకాలం నిలిచే బ్యాటరీ పవర్ను కలిపి, టెక్నాలజీపై ఆసక్తి ఉన్న కొత్త తరం వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని ఈ ఫోన్ను రూపొందించారు. సాంప్రదాయ స్మార్ట్ఫోన్ లాంచ్లకు భిన్నంగా, ఫ్యాషన్ మరియు టెక్నాలజీల అద్భుత సమ్మేళనాన్ని ప్రదర్శిస్తూ, నోవా 2 పవర్ న్యూఢిల్లీలోని రన్వేపై ఆవిష్కరించారు. ఈ ఫోన్ను ఆధునిక రన్వే లుక్స్తో సమన్వయం చేసి ప్రదర్శించడం ద్వారా, ఇది కేవలం ఒక టెక్నాలజీ పరికరం మాత్రమే కాకుండా స్టైలిష్ యాక్సెసరీగా కూడా ఉంటుందనే భావనను హైలైట్ చేశారు. స్ఫూర్తినిచ్చే డిజైన్. ఎక్కువకాలం నిలిచే పవర్,' అనే మంత్రంతో రూపొందించిన నోవా 2 పవర్లో, స్మార్ట్ఫోన్ అనుభవంలో డిజైన్కు ప్రాధాన్యత ఇస్తూనే, వినియోగదారులు కోరుకునే పనితీరు మరియు మన్నికను అందించారు.

## టెక్నాలజీ మరియు ఫ్యాషన్ కలిసే చోటు

స్మార్ట్ఫోన్లు వ్యక్తిగత గుర్తింపులో భాగంగా మారుతున్న నేపథ్యంలో, నోవా 2 పవర్ కేవలం పనితీరుకే పరిమితం కాకుండా వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే పరికరంగా నిలుస్తుంది. డిజైన్, ఆకాంక్ష మరియు టెక్నాలజీల కలిసే కేంద్రంగా స్మార్ట్ఫోన్ను నిలపాలనే ఏఐ+ స్మార్ట్ఫోన్ దార్శనికతను ఈ రన్వే ప్రదర్శన హైలైట్ చేస్తుంది. ఈ ఫోన్ ముఖ్య ఫీచర్లలో ఆకర్షణీయమైన డ్యూయల్ టోన్ బ్యాక్ ప్యానెల్ ఆకర్షణీయమైన డ్యూయల్-టోన్ బ్యాక్ ప్యానెల్ ఒకటి. ఇది కలర్ ఫ్యూజన్ ఫినిషింగ్లో లభిస్తుంది: బ్లూ గోల్ ఫ్యూజన్ మరియు బ్లూ ఫ్యూజన్తో పాటు, ఓషన్ గ్రీన్, డీప్ పర్పుల్ మరియు మిడ్నైట్ బ్లాక్ రంగులలో కూడా అందుబాటులో ఉంది. కాంతి పడే విధానాన్ని బట్టి ప్రతి రంగు ప్రత్యేకంగా మెరుస్తూ, ఒక ప్రత్యేకమైన శోభను జోడిస్తుంది. రన్వే ప్రదర్శనలో, నోవా 2 పవర్ను జస్ట్ బిల్లీ బై రష్మీ ఛబ్రా రూపొందించిన అథ్లెజర్ దుస్తులతో స్టైల్ చేశారు. తద్వారా, ఈ ఫోన్ను ఫ్యాషన్లో భాగమైన యాక్సెసరీగా ప్రదర్శించారు.

నెక్స్ట్క్వాంటమ్ షిఫ్ట్ టెక్నాలజీస్ (ఏఐ ప్లస్ స్మార్ట్ఫోన్) సీఈఓ మాధవ్ షేత్ మాట్లాడుతూ 'ఈ రోజుల్లో, టెక్నాలజీ అనేది వ్యక్తిగతమైనది. ఒక స్మార్ట్ఫోన్ కేవలం ఫంక్షనల్ పరికరం మాత్రమే కాదు; అది వ్యక్తులు తమను తాము వ్యక్తీకరించుకునే ఒక సాధనం. నోవా 2 పవర్లో డిజైన్తో పాటు పనితీరుకు కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చాం. దీని ఆకర్షణీయమైన కలర్ ఫ్యూజన్ డిజైన్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది, అదే సమయంలో దీనిలోని అంతర్గత పవర్ రోజువారీ జీవితానికి తోడ్పడుతుంది. టెక్నాలజీ, డిజైన్ మరియు వ్యక్తిగత వ్యక్తీకరణ కలిసే ఈ పరికరాన్ని రన్వేపై లాంచ్ చేయండి ఒక సరైన ఎంపిక. అన్నారు.

# పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన చదలవాడ బాబీ



కిర్లంపూడి సెప్టెంబర్ 21:(మనం న్యూస్): కిర్లంపూడి మండలానికి చెందిన రాజకీయ నాయకుడు, సామాజిక సేవకుడు చదలవాడ రాజ్ కుమార్ (బాబీ) జనసేన పార్టీలో చేరారు.సోమవారం పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. సుమారు 25 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న బాబీ వివిధ రాజకీయ,సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2003 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీలో నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు.2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో ఏలేరు ప్రాజెక్టు డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహించారు.2019 నుంచి 2024 వరకు కిర్లంపూడి కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్గా సేవలందించారు.

2010 నుంచి 2025 వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఖోఖో అసోసియేషన్ వైస్ చైర్మన్గా కొనసాగారు.కరోనా సమయంలో చలమలశెట్టి సునీల్ సహకారంతో ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేయడంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం,ఇళ్లు నిర్మించి ఇవ్వడం,వికలాంగులు,వృద్ధులకు పింఛన్లు ఇప్పించడం, వైద్య సదుపాయాలు కల్పించడం,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా కృషి చేశారు.క్రీడల అభివృద్ధిలోనూ బాబీ తనవంతు పాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో 2018, 2019, 2021 సంవత్సరాల్లో రాష్ట్రస్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలకు కట్టుబడి పనిచేయాలనే ఉద్దేశంతో జనసేనలో చేరినట్లు బాబీ తెలిపారు.కిర్లంపూడి మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వరుపుల సుబ్బారావు



ఏలేశ్వరం, సెప్టెంబర్,21:-(మనం న్యూస్): ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే,సీనియర్ రాజకీయ నాయకుడు వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు.సోమవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పిఠాపురంలో ఆయన జనసేన కండువా కప్పుకున్నారు.1983లో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వరుపుల సుబ్బారావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎన్నికల బరిలో నిలిచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున,2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.గతంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్గా కూడా పనిచేశారు.పార్టీలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ అజాతశత్రువుగా గుర్తింపు పొందారు.2024లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రత్తిపాడు నుంచి పోటీ చేసిన ఆయన,తాజాగా ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు.ఆయనతో పాటు కుమారులు వరుపుల సుబ్బారావు, వరుపుల రాజబాబు, కత్తిపూడికి చెందిన గాబు కృష్ణ జనసేనలో చేరారు. కూటమి చేస్తున్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు సుబ్బారావు తెలిపారు.. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ చేరికలు ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల బాబు ఆధ్వర్యంలో జరిగాయి.



# గురజాడ రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- ఎంఏ షరీఫ్, పొత్తూరి రామరాజు

నరసాపురం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): తన రచనల ద్వారా ప్రజలలో సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చి సమాజంలో మార్పు కోసం ఆలోచింపచేసిన మహనీయుడు గురజాడ అప్పారావు అని శాసనమండలి మాజీ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎంఏ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక నియోజవర్గ తెదేపా కార్యాలయంలో కవి పితామహుడు బ్రహ్మశ్రీ గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ. షరీఫ్, పొత్తూరి రామరాజు పాల్గొని మాట్లాడుతూ, గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. గురజాడ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం తెలుగు సాహిత్యానికి, ఆయన సేవలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. గురజాడ అప్పారావు తెలుగు భాష, సాహిత్యం, సమాజ అభ్యున్నతికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అనే మహోన్నత సందేశం ద్వారా మానవతా విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతను ప్రజల్లో పెంపొందించారని ఆయన ఆశయాలను నేటి యువతకు చేరువ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఆర్ఏల పోరాటానికి పోడూరు వీఆర్వోల అండ

- సమస్యలు పరిష్కరించాలంటూ తహసీల్దార్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న శాంతియుత నిరసనలు
- వీఆర్ఏలకు భోజనం ఏర్పాటు చేసిన వీఆర్వోల సంక్షేమ సంఘం,సంఘీభావం తెలియచేసిన తాసిల్దార్ ఫాజిల్



పోడూరు, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి: వీఆర్ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపీ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న శాంతియుత నిరసనలకు పోడూరు మండల వీఆర్వోలు శ్రీ పాద కుమార్,చలం,వర్మ, శేఖర్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, నరసింహారావు,శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, టైపిస్ట్ సునీల్, సీనియర్ అసిస్టెంట్ కృపారావు, డిప్యూటీ తాసిల్దార్ తదితరులు సంఘీభావం తెలిపారు. సెప్టెంబర్ 16వ తేదీ నుంచి వీఆర్ఏలు సహాయ నిరాకరణ ఉద్యమ సమ్మె చేపట్టి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం పోడూరు మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి వీఆర్వోల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీఆర్వోలు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏలకు వీఆర్వోల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ఆధ్వర్యంలో వీఆర్వోలు వీఆర్ఏలకు మద్దతు తెలిపారు. వీఆర్ఏలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి తాను,తన రెవెన్యూ సిబ్బంది సంఘీభావం తెలియజేస్తున్నామని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు.వీఆర్ఏల ప్రధాన డిమాండ్లలో గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కేల్ అమలు చేయడం, నామినీ వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారికి వీఆర్ఏల ప్రమోషన్ కోటాను 30 శాతం నుంచి 70 శాతానికి పెంచడం, కారుణ్య నియామకాలు చేపట్టడం వంటి అంశాలు ఉన్నాయని వీఆర్ఏలు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# జిన్నూరులో అక్రమ మట్టి తరలింపుపై కొరడా

- ట్రాక్టర్ల అడ్డగింత.. రెవెన్యూ అధికారుల దూకుడు
- రాజకీయ అండ ఉందంటూ యజమాని వ్యాఖ్యలు.. అధికారుల తీరుపై ఉత్కంఠ



పోడూరు, సెప్టెంబర్ 21 మనం ప్రతినిధి : జిన్నూరు గ్రామం నరసింహారావుపేట కాలువ గట్టు సమీపంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మట్టి తరలింపు యజమాని గుబ్బల ఆనందరావు తమకు రాజకీయ ప్రజాప్రతినిధుల అండ ఉందని, గతంలో అధికారులకు డబ్బులు ఇచ్చామని విలేకరుల సమక్షంలో వ్యాఖ్యానించినట్లు సమాచారం.ఈ వ్యాఖ్యలపై అధికారులు ఎలా స్పందిస్తారు? అక్రమ మట్టి తవ్వకాల వెనుక ఎవరి ప్రమేయం ఉందన్న అంశంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తిగా మారింది.

# వై.ఎన్ కళాశాలలో ఎన్.సి.సి క్యాడెట్ల ఎంపికలు



నరసాపురం, సెప్టెంబర్ 21(మనం న్యూస్): స్థానిక వై.ఎన్. కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి 7(ఎ) నేవల్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్.సి.సి. నేవల్ వింగ్ ప్రవేశాల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి. అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేవల్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ శ్రేయ్ దీక్షిత్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాయుధ బలగాల్లో చేరాలనుకునే యువతకు నేవల్ ఎన్.సి.సి. ఒక సువర్ణావకాశమని అన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాహస క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్.సి.సిలో ప్రవేశాల కొరకు విద్యార్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు, రాత పరీక్ష, ఈత పరీక్ష, మరియు ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థుల దేహ దారుఢ్యం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వాలను పరిశీలించారు. ఈ ఎంపిక ప్రక్రియను కళాశాల ఏ.ఎన్.వో సబ్ లెఫ్టినెంట్ జి. సునీత, 7(ఎ) నేవల్ యూనిట్ పిఐ సిబ్బంది, నేవెల్ యూనిట్ సూపరింటెండెంట్ దుర్గా ప్రసాద్ పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, నేవల్ యూనిట్ అధికారులు అభినందనలు తెలిపారు.

# ఒక్కసారి దరఖాస్తు చేస్తే.. బాధ్యత నాదే: మంత్రి నిమ్మల

## 129 మందికి రూ.64.65 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పాలకొల్లు, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి: పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం పాలకొల్లులోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 129 మంది లబ్ధిదారులకు రూ.64.65 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. సీఎంఆర్ఎఫ్ కోసం ఒక్కసారి తన కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకుంటే, తదుపరి ప్రక్రియను తానే పర్యవేక్షించి మంజూరు అనంతరం లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నానని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.17.60 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం అందించినట్లు చెప్పారు. ఆపదలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో స్వచ్ఛతకు పెద్దపీట వేయాలి

తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 21(మనం న్యూస్): గ్రామ పంచాయతీల్లో చెత్త నిర్వహణ కష్టతరంగా మారుతోందని దీని కోసం స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామాలకు ఉచితంగా ఈ ఆటోలు ఇవ్వడం శుభపరిణామం అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎస్బీఎం ఆధ్వర్యంలో అందించిన గ్రీన్ వెహికల్స్ ( ఎలక్ట్రికల్ ఆటోలు) ఆరుళ్ల, కృష్ణయ్యపాలెం, మాధవరం, బంగారుగూడెం గ్రామాల వాహనాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నివాహాలకు ప్రజల సహకారం అవసరమని తడిపొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన వాహనాలను ఈతకోట తాతాజీ, మద్దిపాటి ధర్మేంద్ర, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, చేతుల మీదుగా ఆటోలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజా శ్రీనివాస్, పాల్గొన్నారు.

# శంఖవరంలో రోడ్లపై పారుతున్న మురుగునీరు



శంఖవరం సెప్టెంబర్ 21 మనం ప్రతినిధి: మండల కేంద్రమైన శంఖవరం ప్రధాన రహదారులపై మురుగునీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, మురుగు కాలువలు పూడికతో నిండిపోవడంతో నీరు రోడ్లపైకి వచ్చి నిలుస్తోంది. దీనితో రహదారిపై ప్రయాణించే వాహనాలు,బురద నీటిలోనే వెళ్తున్నాయి. గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలకు కారణమవుతుందని, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రోజూ స్కూల్ కి వెళ్లే పిల్లలు, గుడికి వెళ్లే భక్తులు ఈ మురుగు నీటిలోనే నడవాల్సి వస్తోందని వాపోతున్నారు. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగి రోగాల భయం పట్టుకుందని అంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తాత్కాలిక మరమ్మతులు కూడా చేయడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేసి, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రచారం ప్రారంభించిన కూనపరెడ్డి రంగారావు



నరసాపురం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తాను జడ్పిటిసి లేదా ఎంపీపీగా పోటీ చేయనున్నానని ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించడం ఖాయమని నరసాపురం మండలం యర్రంశెట్టివారి వారి పాలెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉన్న రంగారావు సోమవారం నరసాపురం మండలం గొంది గ్రామం నుండి తన ఎన్నికల ప్రచారాన్ని లాంఛనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు తెలియజేసే విధంగా కరపత్రాలలో ప్రచురించి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ నరసాపురం మండలం అభివృద్ధికి ఆయా ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధితో పాటు సేవా సంస్థలు, ఎన్ఆర్ఐల ద్వారా సేవా కార్యక్రమాలతో ఎటువంటి రాజీ లేకుండా అభివృద్ధి చేసి సత్తా తనకు ఉందని రంగారావు తెలిపారు. గ్రామ సర్పంచ్ గా గతంలో తాను చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నిత్యావసర ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలం !



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 21 మనం న్యూస్ : నిత్యవసర ధరలను తగ్గించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని , ప్రజలు వినియోగించే నిత్యావసరాల ధరలు హద్దు, అదుపు లేకుండా పెరుగుతుంటే కూటమి ప్రభుత్వం ఏమి చేస్తుందని నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె క్రాంతి బాబు డిమాండ్ చేశారు.

సోమవారం క్రాంతి బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు మాత్రమే ప్రజలకు భారాలు వేయని పాలన అందిస్తామని చెప్పిన కూటమి నేడు అధికారంలోకి వచ్చాక కరెంట్, ఇంటి పన్నులు, బియ్యం, వంట నూనెలు, పంచదార, గ్యాస్, కూరగాయలు ఒక్కసారిగా భారీగా పెంచిందని మండిపడ్డారు. బియ్యం , ఉల్లిపాయలు , నూనె కూరగాయలు నిత్యవసర సరుకులు ధరలను వెంటనే తగ్గించాలని అన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లా అథ్లెటిక్స్లో ఎస్వీకెపి డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయభేరి

- పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం



వాసవి పెనుగొండ, మనం న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తణుకులోని ఎస్కేఎస్ఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కె.ఎస్. రాజు ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) విద్యార్థులు సత్తా చాటారు. వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం బీకాం చదువుతున్న జి. సోమేశ్వరరావు మూడు విభాగాల్లో ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. 100 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, లాంగ్జంప్లో ప్రథమ స్థానం సాధించడంతో పాటు 200 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. వేగం, పట్టుదలతో పోటీపడి రెండు విభాగాల్లో అగ్రస్థానాలు సాధించడం విశేషంగా నిలిచింది.అదేవిధంగా డిగ్రీ ప్రథమ సంవత్సరం బీఎస్సీ చదువుతున్న ఎన్.వి. గణేష్ నాలుగు విభాగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు. 200 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, 100 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, లాంగ్జంప్లో ద్వితీయ స్థానం, 400 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించారు. పలు విభాగాల్లో ఏకకాలంలో రాణించి కళాశాల క్రీడా ప్రతిభను చాటారు.అలాగే బీకాం విద్యార్థి బి. లక్ష్మీపతిరాజు 400 మీటర్ల పరుగులో, 1500 మీటర్ల పరుగులో ప్రథమ స్థానాలు సాధించి అద్భుత ప్రదర్శన కనబరిచారు. రెండు విభాగాల్లోనూ అగ్రస్థానాలు సాధించడం ద్వారా కళాశాల విజయాల్లో కీలకంగా నిలిచారు.జిల్లా స్థాయి పోటీల్లో కళాశాల విద్యార్థులు సాధించిన విజయాలపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి. అప్పారావు హర్షం వ్యక్తం చేసి విజేతలైన క్రీడాకారులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయాల పట్ల కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె. రామచంద్ర రాజు,సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. బాపిరెడ్డి హర్షం వ్యక్తం చేసి క్రీడాకారులను అభినందించారు. విజేతలను అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.జిల్లా స్థాయిలో సాధించిన ఈ విజయాలు విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని అందించడంతో పాటు కళాశాలలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు దోహదపడతాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది. రానున్న రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ ఎస్వీకేపీ కళాశాల విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సమయం లేదు మిత్రమా

## స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలి

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** సమయం లేదు మిత్రమా అంటూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన మొదటి మాటతో వేలాదిమంది కార్యకర్తలు నాయకుల లో ఉత్సాహాన్ని నింపారు. సోమవారం నియోజకవర్గ స్థాయి సమావేశం పీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బాహుబలిల సైనికుల సిద్ధంగా ఉన్నారా అంటూ ఉత్సాహంతో కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలవాలని ఇది గెలిపించి తీరుతానని ఆయన పేర్కొన్నారు. ఎందుకు నిదర్శనం గుంతకల్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులే అందుకు సాక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గం లోని గుత్తి పామిడి పట్టణాల్లో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఇందులో భాగంగా ఉన్న గుత్తి పట్టణంలో 250 కోట్లతో పైపులు నిర్మాణ పనులు చేపట్టామని వెల్లడించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ టికెట్ తోనే గెలవాలని రెబెల్స్ నో తాము తిరస్కరిస్తామన్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగిస్తుందని ఆయన పేర్కొన్నారు. మీ అన్న ఎమ్మెల్యే అయిన నేను మీకు అండగా ఉంటాను ఉత్సాహంగా ముందుకు ముందుకు పోండి సమరానికి సిద్ధం కంటి అంటూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు. అబ్జర్వర్ ప్రతాపరెడ్డి, కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివ యాదవ్, గుత్తి పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, గుంతకల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధి జోరు • రూ.20 కోట్ల పనులకు శ్రీకారం

## తిమ్మాపురం, వెంకటరెడ్డిపల్లిలో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు

## సుమారు 150 మందికి ఇంటి పత్రాల పంపిణీ చేసిన మంత్రి సవిత

**పెనుకొండ, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పెనుకొండ మున్సిపాలిటీలోని తిమ్మాపురం వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్న మంత్రి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజలకు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా పెనుకొండ మున్సిపాలిటీలో ఇప్పటికే మంజూరైన సుమారు రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అలాగే తిమ్మాపురం, వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో సుమారు రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరలో చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన గృహాలతో పాటు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని,దాదాపు 20 సంవత్సరాలుగా ఇళ్లలో నివాసం ఉంటున్న పలువురు కుటుంబాలకు అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసి సుమారు 150 మంది లబ్ధిదారులకు ఇంటి పత్రాలను మంత్రి సవిత స్వయంగా అందజేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మంత్రి సవిత విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు సక్రమంగా బోధిస్తున్నారా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల సందర్శనలో భాగంగా విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సును మంత్రి పరిశీలించారు. డ్రైవర్ లైసెన్సో పాటు బస్సు



ప్రమాణాలను పరిశీలించి, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా డ్రైవర్లు, యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**మహానంది, సెప్టెంబర్21,మనంన్యూస్:** మహానంది గ్రామ పంచాయతీలో ని సచివాలయం వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. నంద్యాల జిల్లా డి ఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరం లో గ్రామస్తులు, గిరిజనులు పాల్గొన్నారు. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ సాయి కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ లు హైమావతి, తేజ, సెక్షన్ ఆఫీసర్ కుమార్, ప్రతాప్, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులకు గుర్తింపు కార్డులు పంపిణీ కార్యకర్తల్లో జోష్



**పెనుగొండ, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి:** రాష్ట్ర మాజీ మంత్రి, పీఏసీ సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో పెనుగొండ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులకు పార్టీ గుర్తింపు ఐడెంటిటీ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి నరసాపురం పార్లమెంట్ ఇన్చార్జి గూడూరి ఉమాబాల హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నల్లిమెల్లి బాబిరెడ్డి, దంపనబోయిన బాబురావు, చిన్ను ఏడుకొండలు, చిన్నం రామిరెడ్డి, గుంటూరు పెద్దిరాజు, పోడూరి రామయ్య, పోతుమూడి రామచంద్రరావు, శ్రీనివాసరెడ్డి, పవన్ గణపతి, సుబ్రహ్మణ్యం, గుబ్బల వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అఖిల్ జన్మదిన వేడుకలు

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, శ్రేయోభిలాషులు

**కర్నూలు, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** అఖిల్ జన్మదిన వేడుకలు కర్నూలు కలెక్టరేట్ సమీపంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు అఖిల్కు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె. హరినాథ్ రెడ్డి, టి. రామకృష్ణ, కే. రాఘవేంద్ర గౌడ్, మధు, సురేష్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి.

# మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

## రూ.14 లక్షలతో పునరుద్ధరణ పనులు.. అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** కర్నూలులోని మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్లో రూ.14 లక్షల వ్యయంతో చేపట్టనున్న పునరుద్ధరణ పనులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ శంకుస్థాపన చేశారు. కాంప్లెక్స్లో అవసరమైన మరమ్మతులు, పునరుద్ధరణ పనులను చేపట్టి సౌకర్యాలను మెరుగుపరచనున్నారు. ఈ సందర్భంగా మంత్రి టీ.జీ. భరత్ మాట్లాడుతూ.. 2014 నుంచి 2024 వరకు మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ ను ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంప్లెక్స్కు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ ఏర్పాటుతో కాంప్లెక్స్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఏర్పడిందన్నారు. కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేస్తూ కాంప్లెక్స్ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఒక టీమ్గా కలిసి పనిచేస్తే అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చని చెప్పారు. మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్లో ప్రస్తుతం చేపడుతున్న పునరుద్ధరణ పనులతో పాటు భవిష్యత్లో అవసరమైన ఇతర అభివృద్ధి పనులను కూడా గుర్తించి దశలవారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. కాంప్లెక్స్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ పునరుద్ధరణ పనులకు సహకరిస్తున్న మంత్రి టీ.జీ. భరత్కు మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కమిటీ అధ్యక్షుడు ఇబ్రహీం, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గం కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**బేతంచేర్ల సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** నంద్యాల జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వెంటనే డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు డిమాండ్ చేశారు బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.ఎన్న అధ్యక్షతన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్



రంగనాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ రైతు సంఘం నాయకులు రమేష్ రెడ్డి మాల మహానాడు బొల్లి.మద్దిలేటి హాజరై అనంతరం వారు మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ,,50 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని రైతుల రుణాలను మాఫీ చేసి రుణాలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబాల పిల్లలకు అన్ని రకాల విద్యా ఫీజులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు కరువు పరిస్థితుల నేపథ్యంలో పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని పశువులను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు



## కర్నూలు నగరంలో వినాయక ఉత్సవాలు

**కర్నూలు సెప్టెంబర్ 21మనం న్యూస్:** కర్నూలు నగరంలో శ్రీవినాయక చవితి నవరాత్రుల సందర్భంగా శ్రీగణేష్ మహోత్సవసమితి కర్నూలు నగరం ఆధ్వర్యంలో వేల్పుల గోపాల్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలను ఏకధాటిగా చేసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనే విధంగా భక్తి ప్రేమలతో కలిసి ముందుకు సాగాలని బాల గంగాధర్ తిలక్ స్ఫూర్తి భారత దేశానికి ఎంతో కీర్తి తెచ్చిపెట్టారు కుల మతాలకు అతీతంగా జరుపుకునే ఉత్సవాలు కనుక నిమజ్జనం జరుగు ప్రదేశంలో అందరు కలిసి ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అలాగే నగరం అంతా అలంకరణ భాగంగా వాహనంలకు ఆటోలకు బైకులకు కాషాయ జెండాలను అలంకరణ రైల్వే స్టేషన్, వెంకటరమణ కాలని, అశోక్ నగర్ శివాలయం, చేయడం జరిగిన ఈకార్యక్రమంలో పాల్గొనడం వేల్పుల గోపాల్ రాఘవేంద్ర బెస్త ఈరన్న మధుగౌడ్ రఘునాథ్ గౌడ్ ధరణిష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూపాడు బంగ్లాను కరువు మండలంగా ప్రకటించాలి



**జూపాడు బంగ్లా సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** వెల్నినో ప్రభావం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని రైతులకన్నీటితో చెలగాటమాడుతుందని నందికొట్కూరు నియోజకవర్గం చుట్టూ నీళ్లు ఉన్న రైతుల కంట్లో కన్నీరు మిగిలిందని ఇది ముమ్మాటికి పాలకుల తప్పే అని తక్షణమే జూపాడు బంగ్లా ను కరువు మండలం గా ప్రకటించాలని లేని పక్షం లో కరువు దీక్ష తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు, హెచ్చరించారు. సోమవారం పీజీఆర్ఎస్ లో డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం..రమేష్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల త్యాగాలతో రాష్ట్రానికి మొత్తం సాగునీరు త్రాగునీరు అందుతుందని అలాంటి రైతులకు నోట్లో మట్టి కొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చూడడం తగదు అన్నారు. కృష్ణా నది జలాలు కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో త్రాగడానికి నీరులేని పరిస్థితి నెలకొంది అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మాగబుల్ బాషా, నాగన్న, సలీమ్, పుల్లయ్య,రైతు సంఘం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**బేతంచేర్ల, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ వారి ఆదేశాల మేరకు బేతంచర్ల మండలంలో కొలుములపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు ఎమ్మార్పీఎస్ రాయలసీమ ఎం ఎల్ ఎఫ్ అధ్యక్షులు సత్తి సత్యం మాదిగ ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్ మాధవస్వామి మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ లక్ష్మన్న మాదిగ ఎమ్మార్పీఎస్ కోఆర్డినేట్ జి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దళిత వాడల్లో సమస్యలు దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలు దళితుల మహిళలపై దాడులు



వాటిని అరికట్టడానికి పోరాడుతామని అన్నారు అనంతరం కులుములపల్లి గ్రామంలో అధ్యక్షుడిగా కె ప్రదీప్ కుమార్ గౌరవ అధ్యక్షులు డి రామకృష్ణ ఉపాధ్యక్షులు పి ఎల్ సురేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సూరి కార్యదర్శి ఎస్ సుబ్బరాయుడు తదితరులను కమిటీ లో వండుకున్నారు

# సూర్యప్రభపై.. అనంత తేజోమూర్తిగా విహారం..!

## సూర్యకిరణాలు తాకగానే ప్రత్యేక హారతులు..

## గోవింద నామస్మరణతో మార్మోగిన పుర వీధులు

**తిరుపతి రూరల్ సెప్టెంబరు 21 మనం న్యూస్:** సూర్యకిరణాల వెలుగులో స్వామివారి దివ్యమంగళ రూపం మరింత తేజోవంతమైంది. తుమ్మల గుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై అనంత తేజోమయునిగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు భక్తులను కటాక్షించారు. ఉదయం 7 గంటల నుంచి పుర వీధుల్లో సాగిన సూర్యప్రభ హనసేవలో భక్తులు పాల్గొని గోవింద నామస్మరణ చేయడంతో ఆధ్యాత్మిక సందడి చేశారు. సరిగ్గా ఉదయం 6.45 గంటలకు సూర్యకిరణాలు స్వామివారిని వాహనాన్ని తాకడంతో ఆలయ అర్చకులు ప్రత్యేక హారతులు సమర్పించారు. ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంతో గోవింద నామస్మరణ చేశారు. వాహనసేవకు ముందు అశ్వాలు, వృషభాలు ఠీవిగా నడవగా.. భక్త బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. మంగళ వాయిద్యాల నడుమ సూర్యప్రభ వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.

**చంద్రప్రభపై చల్లనయ్యగా...**

ఆదివారం రాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చల్లనయ్యగా దర్శనమిచ్చారు. చంద్రునిపై కొలువుదీరిన ఆది నారాయణుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చంద్రుని అమృత కిరణాల వలె స్వామి వారి కరుణాకటాక్షాలు భక్తులకు ప్రసరిస్తాయని భక్తుల విశ్వాసం. సూర్యప్రభ వాహన సేవకు చంద్రగిరి మండలంలోని చంద్రగిరి, రెడ్డివారిపల్లి, నరసింగాపురం, రాయలపురంకు చెందిన భక్తులు సారె సమర్పించారు. అలాగే గాంధీపురంకు చెందిన భక్తులు సారె తీసుకుని రాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. చంద్రప్రభ వాహన సేవకు రామచంద్రాపురం మండలం నెన్నూరు, నడవలూరు, సొరకాయల పాలెం, దేసూరికండ్రిగ, సి.రామాపురం, పి.వి.పురం గ్రామాలకు చెందిన భక్తులు సారె తీసుకువచ్చి భగవంతునికి సమర్పించారు.

# రథోత్సవాన్ని తిలకించి పరవశించిన భక్తులు

## కాణిపాకం పురవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు

## లక్ష మందికి పైగా రథోత్సవం తిలకించిన భక్తులు

## రథోత్సవాన్ని పూజతో ప్రారంభించిన ఎమ్మెల్యే ఆలయ ఈవో చైర్మన్

**కాణిపాకం సెప్టెంబర్ 21 మనం న్యూస్:** కాణిపాకం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన రథోత్సవాన్ని తిలకించడానికి భక్తులు లక్షలాదిగా వచ్చి గణనాథుడిని దర్శించి పరవశించిపోయారు. ముందుగా రథానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళి మోహన్, ఆలయ చైర్మన్ మనీ నాయుడు, ఈ వో పెంచల కిషోర్, శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబిక ఆలయ ఈవో శ్రీనివాసులు పూజలు నిర్వహించి సోమవారం సాయంత్రం 3 గంటల 19 నిమిషాలకు రథాన్ని ప్రారంభించారు.కానిపాకం నందు రథోత్సవాన్ని తిలకించడానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి అంతేకాకుండా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా ఆలయానికి అంచనాలకు మించి భక్తులతో వచ్చారు. సోమవారం మధ్యాహ్నం ప్రారంభమైన రథోత్సవం సుమారు నాలుగు గంటల పాటు కాణిపాకం పురవీధులలో రథోత్సవం కొనసాగింది. సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు ఈ రథంపై ఆసీనులై ఆలయ మాడవీధులలో పాటు ,కాణిపాకం పురవీధులతో పాటు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా దేవతామూర్తుల జండాలను రథంపై కన్నులువిందగా అలంకరింపజేశారు. దానికి తోడు వివిధ రకాల పుష్పాలతో రథాన్ని శోభయామానంగానంగా అలరింపజేశారు. రంగురంగులగ అలంకరణ చేశారు.

రథోత్సవాన్ని తిలకిస్తే గణనాథుడు కోరికలను తీరుస్తాడని భక్తులకు ప్రత్యేక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాణిపాకం లో సోమవారం మధ్యాహ్నం జరిగిన రథోత్సవాన్ని తిలకిస్తే గణనాథుడు కోరిన కోరికలను తీరుస్తాడని భక్తులకు ప్రతీక భక్తులు భక్తిశ్రద్ధలతో రథోత్సవంలో పాల్గొని సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న వారికి ఆరోగ్యం, ఆదాయం, చదువు, విజ్ఞానం, వివాహం, అప్పులు లేకుండా సుఖశాంతులతో వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్మకం. రథోత్సవం సందర్భంగా భక్తులు రథంపై ఊరేగుతున్న స్వామి వారిపై మిరియాలు, చిల్లర నాణేలు, ఉప్పు, చల్లి తమ కోరికలను కోరుకుంటే వినాయక స్వామి తీరుస్తాడని భక్తులకు గట్టి నమ్మకమని పురోహితులు వేద పండితులు చెబుతున్నారని వారి ఉద్దేశం.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఘనంగా ఏర్పాట్లు

- ఈ ఏడాది డిసెంబర్ 11 నుంచి 23 వరకు జాతీయ స్థాయి పోటీలు
- క్రీడా వేదికలు, వసతి, రవాణా, భద్రతపై సమీక్ష నిర్వహించిన మంత్రి
- తెలంగాణ ప్రతిష్టను చాటేలా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని మంత్రి వాకిటి ఆదేశం




హైదరాబాద్,సెప్టెంబర్ 21 (మనం న్యూస్): రాష్ట్రంలో ఈ ఏడాది డిసెంబర్ 11 నుండి 23 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పోటీల సన్నాహాలపై సచివాలయంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యువ క్రీడాకారులకు రాష్ట్రంలో అత్యుత్తమ వసతులు కల్పించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను శాఖల వారీగా మంత్రి సమీక్షించారు. క్రీడా వేదికల సిద్ధత, మౌలిక సదుపాయాల కల్పన, క్రీడాకారుల వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, ఆహారం, పరిశుభ్రత, స్వాగత ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రతి క్రీడా వేదిక వద్ద అన్ని అవసరమైన వసతులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా శాఖలన్నీ అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు.

**క్రీడా సంస్కృతిని బలోపేతం చేయడమే లక్ష్యం..**

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి పోటీలు తెలంగాణలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ ఆతిథ్య వైభవానికి, క్రీడా రంగంలో రాష్ట్ర ప్రతిష్ఠకు ఏమాత్రం తగ్గకుండా ఈ క్రీడోత్సవాన్ని దిగ్విజయం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండి సోని బాలదేవి తదితర క్రీడా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ‘ఆల్మోస్ట్ నల్లవన్’ షూటింగ్ అప్డేట్ ఇచ్చిన దుషారా విజయన్



కోలీవుడ్ టాలెంటెడ్ యంగ్ బ్యూటీ దుషారా విజయన్ వరుస క్రేజీ ప్రాజెక్టలతో ఫుల్ జోరుమీదున్నారు. ఇటీవల ‘జీడి నాయుడు’ సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈ భామ.. తాజాగా మరో ఆసక్తికరమైన చిత్రంతో వస్తున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘ఆల్మోస్ట్ నల్లవన్’. ఈ చిత్రానికి ప్రముఖ నటుడు రాజు జయమోహన్ దర్శకత్వం వహిస్తుండటంతో పాటు ఇందులో ప్రధాన పాత్రలోనూ నటిస్తున్నారు. మరో విశేషం ఏమిటంటే.. టాలెంటెడ్ డైరెక్టర్ హెచ్. వినోద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ‘ఆస్ట్రేర్ ఉబుంటు ఫిల్మ్స్’ బ్యానర్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు.

ఈ సినిమాలో సీనియర్ నటుడు సత్యరాజ్, ఇమ్మాన్ అన్నాచ్చి, తామరై సెల్వి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన మొదటి షెడ్యూల్ విజయవంతంగా పూర్తి కాగా.. తాజాగా, దుషారా రెండో షెడ్యూల్ అప్డేట్ ఇచ్చారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ తెన్కాశి పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోందని వెల్లడించారు. అంతేకాకుండా షూటింగ్ స్పాట్కు సంబంధించిన కొన్ని ప్రత్యేక ఫొటోలను కూడా ఆమె షేర్ చేయడంతో నెట్టింట వైరల్ అవుతున్నాయి. డిఫరెంట్ కాన్సెప్ట్తో రానున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో అప్పుడే మంచి అంచనాలు నెలకొన్నాయి.

# భారత్ – జపాన్ ఏకైక టీ20కి టైఫూన్ ముప్పు?




భారత క్రికెటర్లు జపాన్తో ఏకైక టీ20 మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. భారత్ - జపాన్ 75 ఏళ్ల స్నేహానికి గుర్తుగా ఈ మ్యాచ్ను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్కు వేదిక సానో క్రికెట్ స్టేడియం. అయితే, ప్రస్తుతం అక్కడి వాతావరణం ఆందోళన కలిగిస్తోంది. టైఫూన్ డుజాన్ (ఖీఆజౌఃఆజ్ఖ్ఝ) ప్రభావంతో భారీ వర్షాలు పడతాయని అక్కడి వాతావరణ శాఖ చెబుతోంది. దీంతో చరిత్రాత్మకమైన మ్యాచ్కు అంతరాయం ఏర్పడుతుందా? అనే అనుమానాలు మొదలయ్యాయి.

భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 9.30గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం సానో స్టేడియం ఉన్న కాంటో ప్రాంతంలో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. అయితే, మ్యాచ్ (ఋధీజ్చీ రిట బృఇ్ఘ) నాటికి పరిస్థితులు కాస్త మెరుగవుతాయని స్థానిక అధికారులు భావిస్తున్నారు.

**ఆసియా క్రీడలకూ..**

జపాన్ వేదికగా ఆసియా క్రీడలు (అటజ్చీఃృ ఎ్ఛరిఝ్ఛట) జరుగుతున్నాయి. ఈ పోటీలను వర్షాలు ఇబ్బంది పెడుతున్నాయి. ఇప్పటికే ఈక్వెస్ట్రియన్ ఈవెంట్ కూడా మంగళవారానికి వాయిదా పడింది. ఇండోర్లో ఆడేవాటికి సమస్య లేకపోయినా.. ఔట్ డోర్ క్రీడలకు మాత్రం వర్షం అడ్డంకిగా మారుతోంది.



## సరికొత్త అవతార్‌లో కృతిశెట్టి బ్లాస్టింగ్ పెర్ఫార్మెన్స్ గ్యారెంటీ..

### స్పెషల్ పోస్ట్‌తో హైప్ పెంచిన మేకర్స్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద భారీ అంచనాలు నెలకొన్న క్రేజీ ప్రాజెక్ట్ ‘జనవరి 12 విడుదల’ . బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ బావ-బామ్మర్దులుగా కలిసి నటిస్తుండటం విశేషం. పూర్తి స్థాయి ఫన్, ఫ్యామిలీ ఎమోషన్స్, మాస్ ఎంటర్టైనర్గా వస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి, కీర్తి సురేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ భారీ చిత్రానికి జీ స్టూడియోస్, సురేష్ ప్రొడక్షన్స్ సమర్పిస్తున్నాయి. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జీ.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు. కృతి శెట్టి బర్త్ డే కావడంతో మూవీ మేకర్స్ ఓ స్పెషల్ పోస్ట్ పెట్టి అంచనాలను రెట్టింపు చేశారు.




తన ట్యాలెంట్, ఎనర్జీతో ప్రేక్షకులను కట్టిపడేసే ఈ ముద్దుగుమ్మకు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఘనంగా బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా, కృతి శెట్టి కెరీర్లోనే అత్యంత వైవిధ్యమైన, సరికొత్త అవతారంలో కనిపించనుందని, థియేటర్లలో ఆమె పెర్ఫార్మెన్స్ నెక్స్ట్ లెవెల్లో బ్లాస్టింగ్గా ఉంటుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కాగా.. ఈ సినిమా సంక్రాంతి సీజన్ను టార్గెట్ చేస్తూ వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12, 2027న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. పండగ బరిలో దిగుతుండటంతో ఫ్లాపుల్లో ఉన్న కృతి శెట్టి ఈ సినిమాతో ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

## రొమాంటిక్ కామెడీ చిత్రం ‘ఏమోఏమో ఇది’ విడుదల తేదీ ప్రకటించిన దర్శకుడు



టాలీవుడ్ స్టార్ నటుడు శ్రీకాంత్ తనయుడు, చాక్లెట్ బాయ్ రోషన్ మేక హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘ఏమోఏమో ఇది’. ఇప్పటివరకు వరుస ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను.. ఈసారి మాత్రం కంప్లీట్గా రూటు మార్చి ఒక అందమైన రొమాంటిక్ కామెడీ జానర్లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంతో కన్నడ బ్యూటీ ప్రీతి ముకుందన్ హీరోయిన్గా నటిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ విడుదలకు సిద్ధమైంది. ఈ విషయాన్ని అనౌన్స్ చేస్తూ డైరెక్టర్ శైలేష్ కొలను ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ పెట్టారు. ‘ఆహ్లాదకరమైన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని మీ కోసం రూపొందించాము. మీరంతా థియేటర్లకు వచ్చి మాపై మీ ప్రేమను చూపిస్తారని ఆశిస్తున్నాము. ‘ఏమోఏమోఇది’ప్రేమలో పడేందుకు అందరూ సిద్ధంగా ఉండండి. ఈ రొమాంటిక్ ఎంటర్టైనర్ అక్టోబర్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది’’ అని రాసుకొచ్చారు.

## ‘ఆదర్శ కుటుంబం’ ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్లో వస్తున్న ఫుల్ లెంత్ ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ ‘ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 - ఏకే 47’. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటిస్తుండగా, హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్ భారీ బడ్జెట్తో తెరకెక్కుతోంది. అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా, మ్యూజికల్ జర్నీని ప్రారంభించినట్లు ప్రకటించారు. ప్రమోషన్స్లో దూసుకుపోయేందుకు చిత్రబృందం సిద్ధమైంది. సినిమాలోని మొదటి పాట ‘నారాయణమ్మ’ అని సాగే సాంగ్ అప్డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఈ సెన్సేషనల్ సాంగ్ అద్భుతమైన వైబ్తో సెప్టెంబర్ 22న విడుదల కానుందని చిత్రబృందం వెల్లడించింది. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ ఫస్ట్ సింగిల్తో ఒక నయా బ్యాంగర్ ట్యూన్ లోడింగ్ అవుతోందని, ఆల్బమ్లోనే ఇది బిగ్గెస్ట్ చార్ట్బస్టర్గా నిలుస్తుందని మేకర్స్ ఫుల్ కాన్ఫిడెంట్గా ఉన్నారు. అయితే ఈ పాటలో వెంకటేష్తో పాటు శ్రీనిధి శెట్టి, నివేతా పేతురాజ్, డింపుల్ హయాతి కలిసి స్టెప్స్ వేయడం విశేషం. నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేష్, సత్య తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ కోసం వెంకీ మామ ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## హిట్ కాంబో రిపీట్.. తొమ్మిదేళ్ల తర్వాత టాలీవుడ్ కు రీఎంట్రీ ఇస్తున్న శ్వేతా బసు ప్రసాద్!

టాలీవుడ్లో ఒకప్పుడు ట్రెండ్ సెట్ చేసిన క్యూట్ కపుల్ వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ జోడీ చాలా కాలం తర్వాత మరోసారి తెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతోంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తెరకెక్కించిన ‘కొత్త బంగారు లోకం’ చిత్రంలో బాలు, స్వప్న పాత్రలుగా వీరు చేసిన అల్లరి, చూపిన కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో అతిశయోక్తి లేదు.. అప్పట్లో ఈ సినిమా యూత్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సక్సెస్ఫుల్ జోడీ మళ్లీ రిపీట్ కానుందనే పోస్టులు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వీరి ఆన్-స్క్రీన్ జోడీని ఇష్టపడే ఫ్యాన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాతో శ్వేతా బసు ప్రసాద్ టాలీవుడ్కు రీ-ఎంట్రీ ఇస్తుండటం ఈ ప్రాజెక్ట్కే హైలైట్గా నిలిచింది.

ఆమె చివరిసారిగా తెలుగులో 2017లో ‘మిక్చర్ పొట్లం’ మూవీలో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్కు వెళ్లిన ఈ భామ అక్కడ కొన్ని చిత్రాలు, వెబ్ సిరీస్లతో అలరించింది. ఆ తర్వాత 2022లో ‘ఇండియా లాక్డౌన్’ అనే చిత్రంలో నటించిన ఆమె, ఆ తర్వాత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. సరిగ్గా నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆమె మళ్లీ టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించనున్నారు. వరుణ్ సందేశ్తో కలిసి అశ్వేతా బసు ప్రసాద్ చేస్తున్న ఈ రీ-ఎంట్రీ మూవీపై అప్పుడే భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. పాత జ్ఞాపకాలను నెమరువేసుకునేలా వీరిద్దరి కాంబినేషన్ ఉండబోతుందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151, And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.